ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 29 | సోమవారం 28 అక్టోబర్ 2025 | పేజీలు - 12 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## కిటకిటలాడిన
## శ్రీశైల క్షేత్రం

ఆలయంలో భక్తి శ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు.

60వేల మంది భక్తాదుల హాజరు..



**శ్రీశైలం, అక్టోబర్ 27 :**

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీక సోమవరాం సందర్భంగాదేశ నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం క్షేత్రానికి వేకువనే చేరుకొని పవిత్ర పాతాళ గంగలో పుణ్యా స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు పోటీపడ్డారు. భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వేకువ జాము నుండి క్యూలైన్ లో వేచి ఉన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు దర్శన వేళలో మార్పులు చేయటంతో పాటు క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు అల్పాహారము పాలు నీళ్ల అందించారు. భక్తులు కార్తీకదీపాలు వెలిగించుకునేందుకు గంగాధర మండపం వద్ద , శివాజీ గోపురం వద్ద దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సుమారు 60 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని ఆలయ అధికారులు అంచనా వేశారు.

1996 నాటి చిత్రాలు



# వణుకుతున్న.. కోనసీమ

## 1996లో జరిగిన వరద భీబత్సాన్ని తలచుకుని భయపడుతున్న కోనసీమ ప్రజలు

- దూసుకొస్తున్న మొంథా తుపాను..
- గజగజ వణికిపోతున్న కోనసీమ జనం..
- 1996 నాటి వరద మళ్లీ తప్పదా అంటూ బెంబేలు..
- నాటి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగం అప్రమత్తం...
- కాకినాడ జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు ఇప్పటికే బంద్...
- తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు..
- ఆనాటి బీభత్సం జరగకూడదంటూ మొక్కుకుంటున్న వైనం...

**బాబ్‌జాన్, కోనసీమ...**

వాతావరణశాఖ హెచ్చరికలతో కోనసీమ ప్రాంత ప్రజలు బెంబేలెత్తుతున్నారు. దూసుకొొస్తున్న మొంథా తుపాను 1996నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తోంది. కోనసీమను అప్పట్లో అతలాకుతలం చేసిన తుపాను మళ్లీ అలానే జరుగబోతోందా అని కోనసీమ ప్రజలు గజగజ వణికిపోతున్నారు. వాయువ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పెనుతుపానుగా మారి కాకినాడ వద్ద తీరం దాటుతుందని వస్తున్న వార్తలతో కోనసీమ ప్రజలకు 29ఏళ్ల నాడు జరిగిన వరద భీబత్స జ్ఞాపకాలు వెంటాడుతున్నాయి. 1996 నవంబరు 6న కాకినాడ యానాం మధ్య తీరం దాటిన ప్రపంచ తుపాను కోనసీమను కకావికలం చేసింది. సుమారు 215 కిలోమీటర్ల వేగంతో వీచిన పెను గాలులు ధాటికి కోనసీమ ప్రాంతం చిన్నాభిన్నమైంది. సముద్ర తీరంలో అలలు భారీ ఎత్తున అలలు ఎగసిపడి ఉప్పెన ముంచెత్తడంతో కాట్రేనికోన, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల్లో సముద్ర తీర మత్స్యకార గ్రామాలు ధ్వంసమయ్యాయి. కాట్రేనికోన మండలం భైరవపాలెం, బలుసుతిప్ప గ్రామాలు నామరూపాల్లేకుండా పోయాయి. అప్పటి అధికారిక లెక్కల ప్రకారం.. నాటి తుపాను బీభత్సానికి 1,077 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 2.25 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. 6.47 లక్షల ఇళ్లు దెబ్బ తిన్నాయి. వీటిలో 40 వేల ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. వేలాది పశువులు, మూగ ప్రాణులు మృత్యువాత పడ్డాయి. 5.97 లక్షల ఎకరాల్లో పంటలు నాశనమయ్యాయి. 20 లక్షలకు పైగా కొబ్బరి చెట్లు నేల కూలాయి. ఆ తుపాను వచ్చి సుమారు 29 ఏళ్లవుతున్నా నాటి విషాదం ఈ ప్రాంత వాసులకు ఇప్పటికీ కళ్ల ముందే కదలాడుతోంది. 1996 నాటి తుపాను నుంచి కోలుకునేందుకు కోనసీమ వాసులకు పదేళ్ల సమయం పట్టిందంటే దాని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

(మిగతా 2లో)

## హెలో..చంద్రబాబూ
## అండగా వుంటాం

దూసుకొస్తున్న మొంథా తుఫాన్..
సిఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్
అండగా ఉంటామని హామీ..
లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు..
మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు..



**అమరావతి, అక్టోబర్ 27 :**

మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా (మిగతా 2లో)

## సుప్రీం తదుపరి సిజెఐగా
## జస్టిస్ సూర్యకాంత్

కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్

2లో వివరాలు

## స్థానికంగా వుండాలి

ఎమ్మెల్యేలంతా స్థానికంగానే అందుబాటులో ఉండాలి..
కూటమి పార్టీ కార్యకర్తల సేవలు వినియోగించాలి..
పార్టీ శ్రేణులకు మంత్రి లోకేశ్ సూచన..



**అమరావతి, అక్టోబర్ 27 :**

తుపాను దృష్ట్యా ఎమ్మెల్యేలంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వివిధ శాఖలఅధికారులు (మిగతా 2లో)

## జోగి సత్య ప్రమాణం

- నకిలీ మద్యం కేసుతో సంబంధం లేదన్న జోగి..
- కనకదుర్గమ్మ వద్ద సత్య ప్రమాణం..
- నార్కో అనాలసిస్ టెస్ట్, లై డిటెక్టర్ టెస్ట్‌కూ సిద్ధం..
- నాపై ఆరోపణలు చేసిన వారూ సత్య ప్రమాణం చేస్తారా.. జోగి రమేష్..



**విజయవాడ, అక్టోబర్ 27 :**

కల్తీ మద్యం కేసులో తన ప్రమేయం లేదని విజయవాడ కననదుర్గమ్మ గుడిలో మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రమాణం చేశారు. ఈరోజు కుటుంబ సభ్యులతో కలిసి గుడికి వచ్చిన ఆయన.. కననదుర్గమ్మ అమ్మవారి ఎదుట సత్యప్రమాణం చేశారు. ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద (మిగతా 2లో)

## పరకామణి కేసు సిఐడికి

- పరకామణి చోరీకేసులో కీలక పరిణామం..
- సిఐడి దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు...
- టీటీడీ బోర్డు, అధికారుల పాత్రపై కూడా దర్యాప్తు..
- ప్రధాన నిందితుడు రవికుమార్ ఆస్తులపై ఎసిబి దర్యాప్తు..



**అమరావతి, అక్టోబర్ 27 :**

తిరుమల పరకామణిలో చోరీకి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం వ్యవహారం పై దర్యాప్తు చేయాలని సీఐడీని ఆదేశించింది. డైరెక్టర్ జనరల్ స్థాయికి తగ్గని అధికారిని ఐవోగా నియమించాలని (మిగతా 2లో)

## మద్యమే కారణం

వైసీపీ అధికార ప్రతినిధి ఆరే శ్యామల మండిపాటు




**అమరావతి, అక్టోబర్ 27 :**

కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరే శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యంతో నేరాలు పెరుతున్నాయని అన్నారు. కర్నూలు బస్సు ప్రమాదంపై (మిగతా 2లో)

# మొంథాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలి

- ప్రభావిత ప్రాంతాల్లో యంత్రాంగాన్ని అప్రమత్తం చేయండి..
- ప్రాణ నష్టం సంభవించకుండా రక్షణ చర్యలు తీసుకోవాలి..
- గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగులకు వైద్య సేవలు అందించాలి..
- పునరావాస కేంద్రాల్లో ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సిద్ధం చేసుకోవాలి..
- పునరావాస కేంద్రాలకు వెళ్లిన ప్రజల ఇళ్లకు భద్రత కల్పించాలి...
- మొంథా తుపాను ప్రభావం, సహాయక చర్యలపై ఉపముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్...

**అమరావతి, అక్టోబర్ 27 :**



మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనున్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని 12 మండలాల పరిధిలో తుపాను ప్రభావం ఉండనున్న క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, వృద్ధులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అంబులెన్సులు, అత్యవసర సర్వీసులు సిద్ధం చేసుకోవాలని, ఆసుపత్రుల్లో బెడ్ల సంఖ్య పెంచుకోవాలని సూచనలు చేశారు. మండలాల వారీగా కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి సమాచారం కోసం అత్యవసర ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావం, ముందస్తు సహాయక చర్యలపై జిల్లా ఇంఛార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ , జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ , జిల్లా ఎస్పీ బిందు మాధవ్ , ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. శాఖల వారీగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లా పరిధిలోని 12 మండలాలపై ఉండనున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరికల ద్వారా తెలుస్తోంది. రేపు కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉంది. తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభావిత మండలాల పరిధిలో యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉండాలి. ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలి. ముందుగా తీర ప్రాంత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 260 పునరావాస కేంద్రాలను గుర్తించినట్టు అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, పాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. పిఠాపురం (మిగతా 2లో)

# మొంథాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలి

(మొదటి పేజి (తరువాయి)

నియోజకవర్గంతో పాటు కాకినాడ జిల్లావ్యాప్తంగా గర్భిణి స్త్రీలు, బాలింతలు, వృద్ధులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 142 మంది గర్భిణులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. వారికి అవసరం అయిన పౌష్టికాహారం, వైద్య సాయం అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసిన విషయాన్ని ప్రజలకు తెలియపర్చండి. తుపాను పట్ల ప్రజల్లో భయాందోళనలు లేకుండా గ్రామాల్లో మైకుల ద్వారా తుపాను ప్రభావం, తీసుకుంటున్న సహాయక చర్యలను వివరించాలి. గజ ఈతగాళ్లను తీర ప్రాంతంతో పాటు లోతట్టు ప్రాంతాలు, వాగుల వద్ద సిద్ధంగా ఉంచాలి. గాలుల తీవ్రతకు విద్యుత్ స్తంభాలు నేల కూలే అవకాశం ఉంది. తక్షణం వాటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలి. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బ తినే అవకాశం ఉన్నందున అత్యవసర పరిస్థితుల్లో యంత్రాంగం శాటిలైట్ ఫోన్ల ద్వారా సమాచారం చేరవేయాలి....

అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలి...

తుపాను ప్రభావం ఉన్న అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్లు, వీర్వోలు అందుబాటులో ఉండాలి. పోలీసులు... ముంపు ప్రాంతాల్లో భద్రత చర్యల పర్యవేక్షణ పెంచాలి. పునరావాస కేంద్రాలకు వెళ్లే ప్రజల ఇళ్లకు సైతం భద్రత కల్పించాలి. ప్రజలు ఇళ్లలో లేని సమయంలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలతో ప్రత్యేక భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఏలేరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి. బలహీనంగా ఉన్న చెరువులు, వాగులు, కుంటల గట్లను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవాలి. గండ్లు పడితే పూడ్చేందుకు వీలుగా ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలి.

తుపాను తీవ్రత ఉన్నందున మత్స్యకార గ్రామాలను మత్స్యశాఖ అధికారులు అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా కట్టడి చేయాలి. మత్స్యకారుల బోట్లు దెబ్బ తినకుండా



ముందస్తు చర్యలు తీసుకోవాలి. కూరగాయలు, నిత్యవసర సరకుల సరఫరాకు అడ్డంకులు లేకుండా మార్కెటింగ్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి. ..

కాకినాడ జిల్లాకు రూ. కోటి అత్యవసర నిధి...

తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అత్యవసర సాయం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ. 19 కోట్ల విడుదల చేసింది. అందులో కాకినాడ జిల్లాకు కోటి రూపాయిలు కేటాయించారు. ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో సౌకర్యాల కల్పన, ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, ఇళ్లు కూలడం, దెబ్బ తినడం వంటి సంఘటనలు జరిగితే తక్షణ సాయం చేయడం వంటి చర్యలు తీసుకోవాల"ని దిశానిర్దేశం చేశారు.

# తదుపరి సిజెఐగా సూర్యకాంత్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27 :**

సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల



ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

# జోగి రమేష్ సత్య ప్రమాణం

(మొదటి పేజి (తరువాయి)

చేతిలో దివ్వెను వెలిగించుకున్న జోగి రమేశ్.. కల్తీ మద్యం కేసులో తనకే సంబంధం లేదన్నారు. మద్యం కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని, తన మనసు బాధ కలిగించారన్నారు. 'జోగి రమేష్ అనే నేను.. తప్పు చేయలేదు, తప్పు చెయ్యను' అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అమ్మవారి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని జోగి రమేశ్ డిమాండ్ చేశారు. 'కొండపై కనకదుర్గమ్మ, కొండ కృష్ణమ్మ సాక్షిగా చెప్తున్నా.. నిబద్ధతతో నిజాయితీతో నిండు మనస్సుతో చెప్తున్నా.. కల్తీ మద్యం పేరుతో నా హృదయం గాయపరిచారు, నా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. జోగి రమేష్ అనే నేను.. తప్పు చేయలేదు, తప్పు చెయ్యను. అమ్మవారి సాక్షిగా చెప్తున్నా.. నా వ్యక్తిత్వాన్ని కించపరిచిన వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నా. ఏడు కొండలు సాక్షిగా, ఇంద్రకీలాద్రి సాక్షిగా ప్రమాణం చేసేందుకు రావాలని సీఎం కుటుంబ సభ్యులను అడిగాను. నేను తప్పు చేయలేదని నార్కో ఎనాలిసిస్, లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధంగా ఉన్నా. నేను తప్పు చేయలేదు నిబద్ధతతో నిజాయితీతో చెప్తున్నా. ముఖ్యమంత్రికి, సీఎం తనయుడికి చెప్తున్నా. మీడియా సమక్షంలో కల్తీ మద్యం గురించి రాష్ట్ర ప్రజలకు నా నిజాయితి చూపించాను. ఎవరో తెలియని పాపాన్ని నాకు అంటిస్తున్నారు' అని జోగి రమేశ్ మీడియాతో



అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇద్దరిని తిరుమల రావాలని 10 రోజులుగా అభ్యర్థించా. భగవద్గీత మీద ప్రమాణం చేసి చెప్పాలని అడిగా స్పందించలేదు. ఎవడో ఇబ్రహీంపట్నంలో పుట్టిన వాడు చెప్పింది విని నన్ను దోషి అంటున్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో నా పేరు లేదు, కోర్టులో నా పేరు చెప్పలేదు, దక్షిణాఫ్రికా నుంచి విడుదల చేసిన వీడియోలో నా పేరు లేదు. సిట్ అధికారులు వచ్చి నేను తప్పు చేశానని చెప్పి నిరూపిస్తే.. ఇక్కడే ఆత్మహత్య చేసుకొని చచ్చిపోతా. నన్ను రాజకీయంగా దెబ్బకొట్టు కానీ వ్యక్తిత్వ హననానికి పాల్పడవద్దు. మీకు భార్య, పిల్లలు ఉన్నారు.. ఈరోజుతో ఇదంతా ఆగిపోదు' అని మాజీ మంత్రి జోగి రమేశ్ మండిపడ్డారు.

# వైకుంఠ ద్వారదర్శనం రెండురోజులకు కుదింపు ఎలా

**తిరుపతి, అక్టోబర్ 27 :**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శనాన్ని రెండు రోజులకే పరిమితం చేస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి తప్పుబట్టారు. గత వైఎస్సార్‌సీపీ హయాంలో వైకుంఠ ఏకాదశి దర్శనాన్ని 26 మంది పీఠాధిపతుల ఆగమ సలహాల మేరకు 10 రోజుల దర్శనం ఏర్పాటు చేస్తే ఇప్పుడు దాన్ని రెండు రోజులకే పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. ఆ రోజు పీఠాధిపతులు ఇచ్చిన సూచనలు ఇప్పుడు తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. మొత్తం 32 మంది ప్రముఖులతో చర్చించిన తర్వాతనే వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం 10 రోజులపాటు ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. 2020లో జగన్ సీఎంగా ఉండగా పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి పదిరోజులు దర్శనం అందుబాటులోకి తీసుకువచ్చాం అన్నారు. కృష్ణ మూర్తి వైద్యనాథన్ అప్పుడు బోర్డు సభ్యులు ఆనాడు ఉన్నారు, ఇప్పుడు కూడా ఉన్నారు. శృంగేరీ మఠం, ఆండవాన్ వన్ మఠం, త్రిదండి ,ఉత్తరాది, వ్యాసారాజ మఠం, పేజావర్ మఠం, అహోబిల మఠం పీఠాధిపతులు సూచనలు సలహాలు తీసుకునే ఈ నిర్ణయం ఆనాడు తీసుకున్నాం. ద్రావిడ సంప్రదాయం అంటూ కొత్తపల్లవి అందుకున్నారు. 12 మంది ఆళ్వారులు స్వామి వారిని కీర్తి, నారాయణ దివ్య ప్రబంధంగా ఇప్పటికీ నిరంతరం కొనసాగుతున్న ప్రక్రియ. ద్రావిడ సంప్రదాయం కొనసాగించవద్దు అని వితండ వాదం చేస్తున్నారు ప్రస్తుత టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గత ఏడాది 6మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు, మీ పరిపాలన లోపం వల్ల జరిగింది. తిరుమలలో 10 సార్లు, 12 సార్లు ఏడాదికి జరిగేవి, కాలానికి అనుగుణంగా పూర్వ కాలం నిర్ణయాల్లో మార్పులు వచ్చాయి.

మీ నిర్ణయం వల్ల 10 లక్షల మందికి వైకుంఠ ఏకాదశి దర్శనం దూరం చేస్తున్నారు. మీ ఒత్తిడి వల్లే ఆగమ శాస్త్ర సలహాదారులు తలొగ్గారు, రెండు రోజులకు తగ్గించాలనే అలోచన మానుకోవాలి. స్థానికులకు దైవ దర్శనం దూరం




చేయాలని చూస్తున్నారు, నాలుగేళ్లు పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి ద్వారా దర్శనం లక్షలాది మందికి మేము సమర్ధవంతంగా నిర్వహించాము. శ్రీరంగం తరువాత తిరుమల లో పదిరోజులు పాటు వైకుంఠ ఏకాదశి దర్శనం అందుబాటులోకి తీసుకు వచ్చాం. ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు అప్పుడు ఉన్న ఈవోనే ఇప్పుడు ప్రస్తుతం ఉన్నారు. శ్రీరంగం ద్రావిడ సంస్కృతి అంటూ తెరపైకి తీసుకు వస్తున్నారు. రెండు రోజులకే కుదించాలని చేస్తున్న కుట్ర మానుకోవాలి. రెండు రోజుల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం 110 కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసినట్లే' అని భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. జిల్లా కలెక్టర్

**కదిరి, అక్టోబర్ 27 :**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి అధికారి పనిచేయాలని, పిజిఆర్ఎస్ లో అందిన ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కదిరి ఆర్డీఓ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మౌర్య భరద్వాజ్, స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, ఆర్డిఓ వీవీఎస్ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు. ఆర్డీఓ కార్యాలయంలో మండల వారీగా, మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు చేసిన ప్రజల అర్జీల నమోదు శిబిరాలను, అక్కడి ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు, ఎస్పీ, జేసి, ఆర్డీఓలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎస్పి ఎస్.సతీష్ కుమార్, స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, జేసి మౌర్య భరద్వాజ్ లు మొక్కలు నాటారు. అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేడు కదిరిలో జిల్లా స్థాయి పిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ






సేవలను ప్రజలకు మరింత చేరువగా అందించాలనే ఉద్దేశంతో.. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నా కూడా మండల, గ్రామస్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి.. జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే పరిష్కరించడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. వచ్చిన అర్జీలలో ఎక్కువ శాతం రెవెన్యూ పోలీసు, మున్సిపాలిటీలకు, ఇతర అంశాలకు సంబంధించి ఉంటున్నాయి. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కారానికి అవకాశం ఉంది. అలాగే అవసరమైతే వారికి సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వడం కూడా జరుగుతుంది. ఈ మేరకు ప్రజలలో సంతృప్తి స్థాయి పెంచడానికి రెవెన్యూ పోలీసులు శాఖ సంయుక్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖకు సంబంధించిన అర్జీలను సత్వరం పరిష్కరించడమే ధ్యేయంగా ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసి, ఆర్డిఓ లు అర్జీలు స్వీకరించి... పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వణుకుతున్న కోనసీమ

(మొదటి పేజి (తరువాయి)

నాటి ప్రభుత్వం ముందస్తు తుపాను తీవ్రతను అంచనా వేయలేకపోవడం, ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. అప్పుడు ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నారు. ప్రస్తుతం సిఎంగా వున్న ఆయన 1996నాటి సంఘటనలు దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారగణాన్ని అప్రమత్తం చేశారు. నాటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మొంథా తుపాను నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు. ఉప్పాడ రోడ్డును ముందు జాగ్రత్తగా మూసివేశారు. జిల్లాలోని స్కూల్స్, కాలేజీలు అన్నింటికీ నాలుగు రోజులు సెలువులు ప్రకటించారు. మత్స్యకారులను చేపల వేటకు వెళ్లకుండా కట్టడి చేశారు. అలాగే పొలం పనులను వాయిదా వేసుకోవాలని రైతులకు సూచించారు. తుపాను తీరం దాటే సమయంలో సుమారు 110 కిలోమీటర్ల వేగంతో భీకర గాలులు వీస్తాయని, కుండపోతగా వర్షం పడుతుందని వాతావరణ శాక ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు కూడా అధికారులకు సహకరిస్తూ సురక్షితంగా తుపాను ముప్పునుంచి బైటపడేందుకు ప్రయత్నిస్తున్నారు.

# అండగా వుంటాం..

(మొదటి పేజి (తరువాయి)

తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతోసమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. **ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.** తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# పరకామణి కేసి సిఐడీకి

(మొదటి పేజి (తరువాయి)

నియమించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. పరకామణి కేసు రాజీ వ్యవహారంలో టీటీడీ బోర్డు, అధికారుల పాత్ర పై కూడా దర్యాప్తు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తుల పై దర్యాప్తు చేయాలని డైరెక్టర్ జనరల్ ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రవికుమార్, కుటుంబ సభ్యుల స్థిర,చర ఆస్తులతో పాటు బ్యాంక్ ఖాతాలను పరిశీలించాలని స్పష్టం చేసింది. వారికి సంబంధించిన ఆస్తులను రిజిస్ట్రేషన్ ద్వారా వేరే వారికి ఏమైనా బదలాయించారా? అనే విషయం పై కూడా దర్యాప్తు చేపట్టి.. నివేదికను తదుపరి విచారణలోగా కోర్టు ముందు ఉంచాలని ఏసీబీ, సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా వేసింది. తితిదే పరకామణి వ్యవహారంపై సీఐడీ దర్యాప్తునకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. చోరీపై నమోదైన కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై ఉన్నత న్యాయస్థానం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు చేయాలని ఏసీబీని ఆదేశించింది. కేసు రాజీ వ్యవహారంలో తితిదే బోర్డు, అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. రవికుమార్, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలు పరిశీలించాలంది. ఆస్తులు బదలాయించారా? అనే అంశంపైనా దర్యాప్తు చేయాలని పేర్కొంది. నివేదికను తదుపరి విచారణలోగా అందించాలని సీఐడీ, ఏసీబీని ఆదేశించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో తిరుమల పరకామణిలో చోరీ కేసు నమోదైంది. ఈ ఘటనపై 2023లోనే తితిదే విజిలెన్స్‌కు ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి తితిదే అధికారులు సమగ్ర దర్యాప్తు జరపకుండా లోక్ అదాలత్‌లో రాజీ చేయించారు. ఈ ఘటనపై పిటిషన్ దాఖలు కావడంతో హైకోర్టు విచారణకు స్వీకరించింది.

# స్థానికంగానే వుండాలి

(మొదటి పేజి (తరువాయి)

సమన్వయంతో పని చేసి.. ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. తుపాను కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నందున కాకినాడ ప్రజాప్రతినిధులు, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే కూటమి పార్టీల కేడర్ సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తీర ప్రాంతాలు, లంకగ్రామాల ప్రజల కోసం సహాయశిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని కోరారు. అంటువ్యాధులు సోకకుండా ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టాలని, అత్యవసర సేవలకు అంబులెన్స్‌లు, ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్త పడాలని, కమ్యూనికేషన్ సమస్య రాకుండా సెల్‌ఫోన్ ఆపరేటర్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. చెరువుగట్లు తెగే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలను ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు. మొంథా తుపానుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

# మద్యమే కారణం



(మొదటి పేజి (తరువాయి)

ఆమె మీడియాతో మాట్లాడారు. కర్నూలు బస్సు ప్రమాదం వెనుక కూడా మద్యమే కారణం. వైఎస్ జగన్ యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు. కానీ చంద్రబాబు అలా కాదు యాభై ఇళ్లకు ఒక మద్యం బెల్టు షాపును పెట్టారు. ఎవరిది సంక్షేమ పాలనో, ఎవరిది సంక్షోభ పాలనలో జనానికి తెలిసింది. చంద్రబాబు పాలనలో పరిశ్రమలు వస్తాయనీ, ఉద్యోగాలు వస్తాయని భావించారు. తీరా చూస్తే మద్యం తయారీ పరిశ్రమలు వచ్చాయి. వైఎస్ జగన్ హయాంలో తెచ్చిన సంస్కరణలను క్లోజ్ చేసి, ఊరూరా మద్యం షాపులు పెట్టారు. ఏ ఊర్లోకి వెళ్లినా బెల్టుషాపుల్లో కల్తీ మద్యం విచ్చలవిడిగా దొరుకుతోంది. మద్యం దందా ఏపీలో వ్యవస్తీకృతం అయింది. నేరగాళ్లకు ప్రభుత్వమే మంచి అవకాశం కల్పిస్తోంది. కర్నూలు బస్సు దగ్ధం వెనుక విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అమ్మకాలే కారణం. బస్సు ప్రమాదం వెనుక కారణాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మద్యం వలనే ప్రమాదం జరిగిందన్నది వాస్తవం కాదా?. హైవే పక్కన మద్యం దుకాణాలు ఉన్న సంగతి తెలీదా?. లక్ష్మీపురంలోని మద్యం బెల్టు షాపు సీసీ ఫుటేజీని ఎందుకు బయట పెట్టటం లేదని ప్రశ్నించారు. ఆ ఊర్లో ఏకంగా మూడు బెల్టు షాపులు ఉన్నమాట వాస్తవం కాదా?. క్యూ ఆర్ కోడ్ ఉందని చెప్పిన ప్రభుత్వం బైకర్ కొనుగోలు చేసిన మద్యానికి స్కాన్ చేశారా?. ఏపీలో లక్షన్నర మద్యం బెల్టుషాపులు ఉన్నాయి. ఈ బస్సు ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తప్పు చేసినా తప్పించుకోవటం చంద్రబాబుకు అలవాటే. రాష్ట్రంలో మహిళలు-చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలకు కూడా మద్యమే కారణం. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ మద్యం విచ్చలవిడి తనంపై ఎందుకు మాట్లాడరు? అరోగ్యశ్రీ నిలిపివేత, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ, కల్తీ ఆహారంతో ఆస్పత్రి పాలవుతున్న విద్యార్థుల గురించి ఈ ప్రభుత్వం ఎందుకు మాట్లాడదు?. మద్యం వద్దు, మెడికల్ కాలేజీలే ముద్దు అని జనం అంటున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.

# యస్.జి.యఫ్ మండల స్థాయి గేమ్స్‌లో విజన్ విద్యార్థుల ప్రతిభ

**యాడికి, అక్టోబర్ 27 :**

యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన క్రీడా పోటీలలో విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబరిచి డివిజన్ స్థాయి గేమ్స్‌కు ఎంపికయ్యారు. ఇందులో అండర్- 17 కబడ్డీకి చరణ్, గోవర్ధన్, అమృత్, మధు, మనీ శ్రీరంగ ఎన్నికయ్యారు. అండర్- 17 యోగాలో వెంకట్, ఇస్మాయిల్ ఎన్నికవ్వగా, అండర్- 17 ఖోఖోలో రవితేజ, విన్సెంట్ ఎన్నికయ్యారు. అండర్- 17 రన్నింగలో భైరవ మనోజ్, జ్ఞాన చరణ్, అండర్ -17 షటిల్‌లో ఫహుదల్లా, జమీల్, ఖదీర్ ఎన్నికయ్యారు. అలాగే అండర్ - 14 కబడ్డీలో విజయ్, ఇర్ఫాన్, గణేష్, మౌర్య, రవి ఎన్నికవ్వగా, అండర్ -14 షటిల్‌లో శ్రవణ్, ధనుష్ ఎన్నికవ్వగా అండర్ -14 యోగాలో శ్రీకర్ ఎన్నికయ్యారు. వీరిని విజన్ ఉపాధ్యాయ బృందం అభినందించింది.



ఎస్జీఎఫ్ మండల సాయి గేమ్స్‌లో ప్రతిభచాటిన జన్ పాఠశాల విద్యార్థులు

# శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 27 :**

కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. శారదా నగర్‌లోని శ్రీ శివ బాలయోగి మహరాజ్ ఆశ్రమంలో పరమశివునికి ఉదయం అభిషేకాలను నిర్వహించారు. రజిత బిల్వాలతో అభిషేకాలను, పంచామృత సుగంధ 26లతో అభిషేకాలను స్వహస్తాలతో భక్తులు చేశారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో అరవింద్, దేవరాజు, మల్లికార్జున, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



అభిషేకం చేస్తున్న భక్తులు



అభిషేకం చేస్తున్న భక్తులు

# ఉపాధి నిధుల స్వాహాపై జిల్లా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

## బాధితుడు హరిజన అశోక్..

**బెళుగుప్ప, అక్టోబర్ 27:**

బెళుగుప్ప మండలం పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో ఉపాధి హామీ పనులలో తాను చేసిన ఇంకుడు గుంతల పనికి రావాల్సిన 77 వేల రూపాయలు స్వాహా పై బాధితుడు హరిజన అశోక్ సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ కు ఫిర్యాదు చేశారు. 2019 లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సుమారు 25 ఇంకుడు గుంతల పనులను చేశానని, ఆ పనులకు సంబంధించిన బిల్లులు 2022 ఫిబ్రవరిలోనే గ్రామపంచాయతీ హెచ్ డి యఫ్ సి అకౌంట్ కు జమ అయినట్లు ఎఫ్టిఓ ల ద్వారా తెలిసిందన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో అనేకమార్లు గ్రామ సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, అప్పటి పంచాయతీ కార్యదర్శి శంకర్ తమకు డ్రా చేసిన 77 వేల రూపాయల డబ్బులు ఇవ్వాలని పలుమార్లు అడిగినా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సంబంధిత ఎంపీడీవో అధికారులకు తెలిపిన ఫలితం లేకపోయిందని జిల్లా అధికారులకు తెలిపాడు. తన ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని, కుటుంబాన్ని పోషించలేకపోతున్నానని, తనకు రావాల్సిన 77 వేల రూపాయల ను అందించి న్యాయం చేయాలని జిల్లా అధికారులకు బాధితుడు హరిజన అశోక్ వినతిపత్రం ద్వారా విన్నవించారు.



అనంతపురంలో జిల్లా గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేస్తున్న ఎర్రగుడి హరిజన అశోక్

# పామిడిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం

## మొంథా తుఫాన్ ప్రభావంతో ముందస్తు చర్యలు .. డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమానాయుడు ..

**పామిడి, అక్టోబర్ 27:**

డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమానాయుడు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ కాలువల్లో పూడిక తీసివేత కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రతను వివరిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావం నేపద్యంలో జిల్లా కలెక్టర్, డిపిఓ, డిడిఓ, ఎంపిడిఓ ఆదేశాల మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. పామిడిపై మొంథా తుఫాన్ ప్రభావం లేనప్పటికీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమానాయుడు కోరారు.



డ్రైనేజీలో పూడిక తీస్తున్న దృశ్యం

# హరహర మహాదేవ శంభో శంకర

## నామస్మరణతో మారుమోగిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రం..

**తాడిపత్రి, అక్టోబర్ 27:**

కార్తీక మాసం మొదటి సోమవారంను పునస్కరించుకొని జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక శోభ సంతరించుకుంది. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల శివ నామస్మరణతో మారుమోగింది. కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు, మహా మంగళ హారతులను ఆలయ అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలమాలతో ప్రత్యేకంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి క్యూలైన్ లలో భక్తులు బారులు తీరారు. నాలుగు గంటల నుంచి భక్తులకు శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనభాగ్యం కలించారు. భక్తులు స్వయంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామికి క్షీరాభిషేకం చేసేందుకు ఆలయ కమిటీ వారు అవకాశం కల్పించారు.



ఉదయం, సాయంత్రం ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి



పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి అంతరాలయం.విశేష అలంకరణలో శ్రీ రాజ రాజేశ్వరి దేవి

కర్ణాటక నుంచి డెకరేషన్ కోసం తెప్పించిన వివిధ పుష్పాలతో దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి అంతరాలయంలో ప్రత్యేకంగా కలువ పువ్వులతో చేసిన అలంకరణ చూపరులను ఆకట్టుకుంది. శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దాదాపు పదివేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రామాంజనేయులు, ఆలయ చైర్మన్ చంద్రమోహన్ నాయుడు, కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు. పట్టణ ఎస్ఐ చిన్న గౌస్ అధ్వర్యంలో 50 మంది పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు చేపట్టారు.

# భక్తి శ్రద్ధలతో మోక్షమార్గ ప్రాప్తి

## సనాతన ధర్మ పరిరక్షణకు అందరి సహకారం అవసరం .. పాల్తూరు మఠం పీఠాధిపతి శ్రీ చెన్న వీర శివాచార్య స్వామి..

**కనేకల్, అక్టోబర్ 27:**

భక్తిశ్రద్ధలతో మోక్షమార్గం సిద్ధిస్తుందని పాల్తూరు మఠం శ్రీ చిన్న వీర శివాచార్య స్వామి అన్నారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా పట్టణంలోని ప్రఖ్యాత దేవస్థానం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం మొదటి దీపారాధన దీపోత్సవం సంధ్యా వేల 6 గంటలకు నిర్వహించారు. అంతకుముందు ప్రాత కాలం నుండి శ్రీ చిక్కనేశ్వర స్వామికి జలాభిషేకం, రుద్రాభిషేకము, నమక, చమకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా శ్రీ చెన్న వీర శివాచార్య స్వామి ప్రసంగిస్తూ అత్యంత భక్తి మార్గంతో దేవుని ప్రార్థించడం వల్ల మోక్షమార్గం ప్రాప్తిస్తుందని అన్నారు. సనాతన ధర్మం గొప్పతనాన్ని వివరిస్తూ ఈ కాలం యువత, యువకులు సనాతన ధర్మాన్ని అర్థం చేసుకోక పక్క దారిన పడుతున్నారని సనాతన ధర్మం వైపు మొగ్గు చూపినప్పుడే ఈ ధర్మం ఎంత గొప్పదో అర్థమవుతుందన్నారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని ఈ మాసంలో ఏయే పూజ ప్రారంభించిన అది పరమశివునికి చేరుతుందన్నారు. కలికాలంలో మానవులకి అన్ని సమస్యలేనని ఈ సమస్యల పరిష్కారాని కి భక్తి మార్గం ఒక్కటే పరిష్కారం అన్నారు. వివిధ రకాల ప్రత్యేకమైన పరికరాలతో భజన కార్యక్రమం, అద్భుతమైన గానంతో స్వామివారి నామం హర హర మహాదేవ శంభో శంకర అని భక్తులు కీర్తించారు. దేవాలయాన్ని వివిధ రకాల దిద్దిపాలతో పలు రకాల పూలతో అందంగా అలంకరించారు. అనంతరం తీర్థ ప్రసాదం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది శివ భక్తులు, వీర సైవ లింగాయతులు పాల్గొన్నారు.



కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు




భక్తులకు అనుగ్రహభాషనం చేస్తున్న శ్రీ చెన్న వీర శివచార్య స్వామి

# శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## ప్రత్యేక అలంకరణలు శ్రీ మంజునాథ స్వామి..

**బెళుగుప్ప, అక్టోబర్ 27:**

బెళుగుప్పలో వెలసిన శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అర్చకులు చిరంజీవి స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి మూలవిరాట్ కు పంచామృత, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, మహా మంగళ హారతి ఇచ్చారు.స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం మహిళా సాయంత్రం మహిళలు అంటే తన పాల్గొని భక్తిశ్రద్ధలతో మహా శివపురాణం చదివారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు.రాత్రి కి భజన కార్యక్రమం నిర్వహించారు..



ప్రత్యేక అలంకరణలో శ్రీ మంజునాథ స్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు



హగిరి వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ నాగమధు

# హగరి, వేదవతి ప్రాంతం వైపు వెళ్లవద్దు

## రెవిన్యూ అధికారులు, పోలీసుల హెచ్చరిక ఉరవకొండ బస్సుల నిలిపివేత ..

**కనేకల్, అక్టోబర్ 27:**

రాయదుర్గం ప్రాంతంలోని భైరవాని తిప్ప ప్రాజెక్టు గేట్లు ఎత్తి వేయడంతో అధిక శాతంలో వస్తున్న నీటి ప్రవాహం సోమవారం కనేకల్ ప్రాంతంలోని వేదవతి, హగరికి చేరుకుంది. నీటి ప్రవాహం గంట గంటకి పెరుగుతుండడంతో హగారి ప్రాంతం కనేకల్ నుండి ఉరవకొండకు వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశాలు. నీటి ప్రవాహం ఎక్కువ గా ఉండడంతో నది పరిసర ప్రాంతాల దరిదాపుల్లోకి ఎవరు వెళ్ళరాదని రెవిన్యూ అధికారులు పోలీసులు ప్రజలను హెచ్చరించారు. నది రోడ్డుకు అడ్డంగా గేట్లు ముల్లకంచెలు వేశారు బస్సులు నిలిపివేయడంతో ప్రయాణికులు నాన బందులు పడ్డారు. నీటి ప్రవాహాన్ని టిడిపి నాయకులు కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజ్, బిటి రమేష్,హాస్పిటల్ కమిటీ మెంబర్ నాగరాజు,ఎస్సై నాగమధు, విఆర్ఓ కరణం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు

## ట్రాన్స్‌కో విద్యుత్ కాంట్రాక్టర్ బాయినేని నవీన్ ..

**కనేకల్, అక్టోబర్ 27 :**

ఉత్తరాంధ్ర ,కోనసీమ ప్రభావిత ప్రాంతంలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో మండలానికి చెందిన విద్యుత్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బాయినేని నవీన్ 50 మంది ఎలక్ట్రికల్ లేబర్‌తో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు మరియు ఆపరేషన్ ఏపీ ఎస్పీడీసీఎల్ సూపర్నెంట్ ఆఫ్ ఇంజనీర్ అనంతపురం వారి ఆదేశాల మేరకు కళ్యాణ్ దుర్గం డి ఈ వీరి ఆదేశాల మేరకు సైక్లోన్ ప్రభావిత ప్రాంతాల్లో పాల్గొని ఎలక్ట్రికల్ సహాయక చర్యలు చేపడుతున్నామని బాయినేని నవీన్ తెలిపారు. కోనసీమ జిల్లా డివిజన్ పరిధిలోని అమలాపురం పరిసర ప్రాంతాల్లో సహాయ చర్యల్లో పాల్గొన్నామని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రస్తుతం బ్యాచ్ ఒన్ గా 50 ఎలక్ట్రికల్ లేబర్లను తీసుకొచ్చామని మరి ఒక మూడు బ్యాచులు అనంతపురం పరిధిలోని ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ పరిధిలో ఉన్న లేబర్ లు 2,3,4 బ్యాచులుగా వస్తారని నాలుగు రోజులు పాటు ఈ ప్రాంతంలో ఉండి ఎలక్ట్రికల్ సహాయక చర్యలు చేపడతామన్నారు.



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో లేబర్ సహాయంతో పనులు చేయిస్తున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బాయినేని నవీన్



ఆగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, అక్టోబర్ 27 :**

యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం ఫౌండర్ బత్తల ప్రసాద్ అన్నదానం చేశారు. బత్తల సీమోన్ తండ్రి 8వ వర్ధంతిని పురస్కరించుకుని ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ భార్య యెమిమా కూతురు క్యాథలిన్ రోని, కొడుకు కెనిత్ ఆశ్రమంలోని నిరాశ్రయులందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. కుటుంబం అంతా కలిసి భోజనాలు వడ్డించారు. వారి బంధుమిత్రులు, సన్నిహితులు కూడా పాల్గొన్నారు. ఆశ్రమంలోని వారంతా మాకు ఆశ్రయమిచ్చి ,ఎంతగానో ఆదరిస్తూ ,పోషిస్తున్న మా అయ్యగారిని కన్న ఆ తండ్రిగారికి మా నివాళులు అర్పిస్తున్నాము. మాకు మంచి విందు ఏర్పాటు చేసినందుకు ఫౌండర్‌కి అభినందనలు తెలిపారు.

# నకిలీ మద్యం అంటూ ప్రచారం చేయడం తగదు

## టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు..

**అనంతపురం, కల్చరల్ అక్టోబర్ 27 :**

రాష్ట్రంలో విచ్చలవిడిగా నకిలీ మద్యం తయారవుతోంది, సరఫరా జరుగుతోందని అసత్య ప్రచారాలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు పేర్కొన్నారు. సోమవారం అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు మాట్లాడుతూ.. ఇటీవల కల్తీ మద్యం ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్యూఆర్ కోడ్ సిస్టంను ప్రవేశపెట్టిందన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చు అని, నకిలీ మద్యం అని తేలితే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. అబద్ధపు ప్రచారాలు చేయడం తగదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల తనిఖీలు చేపట్టే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ నాయకులు గుత్తి శశి కాంత్,శ్యాం స్వరూప్ పాల్గొన్నారు.

# శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు

## ప్రత్యేక అలంకరణలో శ్రీ రామేశ్వర స్వామి..

**బెళుగుప్ప, అక్టోబర్ 27:**

బెళుగుప్పలో వెలసిన శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో కొలువైన మరకతలింగ స్వరూపుడు శ్రీ రామేశ్వర స్వామి కి కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు తిప్పేస్వామి ఆధ్వర్యంలో శ్రీ రామేశ్వర స్వామి కి పంచామృత రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో మొక్కలను తీర్చుకున్నారు.



ప్రత్యేక అలంకరణలో మరకత లింగ స్వరూపుడు శ్రీ రామేశ్వర స్వామి

# జగనన్న కాలనీలో వీధిలైట్లు వెయ్యండి

## డిప్యూటీ ఎంపీడీవో శశికళకు వినతి పత్రం..

**యాడికి, అక్టోబర్ 27 :**

యాడికి మండల కేంద్రంలోని పిన్నేపల్లి రోడ్డు జగన్ కాలనీలో వీధిలైట్లు లేకపోవడంతో కాలనీలో విషసర్పాలు తిరుగుతున్నాయని, దీంతో బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నామని. అందువల్ల కాలనీలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని జగనన్న కాలనీకి చెందిన ప్రజలు సోమవారం డిప్యూటీ ఎంపీడీవో. ఇన్చార్జి ఈవో శశికళకు వినత పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పప్పు వెంకటేష్ , లక్ష్మప్ప ,మల్లికార్జున ఆంజనేయులు, అల్లా వలి, శేఖర్, రాజు, రాము, రవి, యంగముణి ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ ఎంపీడీవో. ఇంచార్జ్ ఈవో శశికళకు వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

## జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రెడ్డప్ప రెడ్డి కన్నుమూత

**తనకల్లు, అక్టోబర్ 27:**
ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దేశాయి రెడ్డెప్పరెడ్డి (87) అనారోగ్యంతో స్వగ్రామం తనకల్లు మండల పరిధిలోని పరాకువాండ్ల పల్లిలో సోమవారంనాడు కన్నుమూశారు.



మంగళవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గా వున్నారు. ఈయన జిల్లాలో అనేక సేవలు అందించారు.



మాట్లాడుతున్న ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు

## విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ అప్‌డేట్ కేంద్రాల ఏర్పాటు

*సద్వినియోగం చేసుకోవాలి..*
*ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు..*

**అగళి, అక్టోబర్ 27 :**
మండలంలోని విద్యార్థులు ప్రత్యేకంగా ఆధార అప్‌డేట్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిని అదరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ - 2 చంద్రశేఖర్ నాయుడు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల కోసం మండలంలోని అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసమే ప్రత్యేకంగా ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల ఆధార్ లో ఏ తప్పులు ఉన్న కూడా సవరించుకోవడానికి అలాగే అప్డేట్ ఏమైనా ఉన్నా చేసుకోవడానికి ఈనెల 31వ తేదీ వరకు ఈ రెండు కేంద్రాల్లో అవకాశం కల్పించామని అన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు

### కోటి సంతకాల సేకరణకు మద్దతు

**కదిరి, అక్టోబర్ 27:**
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కదిరి పట్టణంలో వైస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్ మద్దతు తెలిపారు.

## రెడ్డెప్ప రెడ్డి మృతి బాధాకరం

**సీపీఐ జిల్లా కార్యదర్శి. వేమయ్య యాదవ్..**

**తనకల్లు, అక్టోబర్ 27:**
జిల్లా పరిషత్ మాజీ చెర్మన్ రెడ్డెప్ప రెడ్డి మృతి బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు.రెడ్డెప్ప రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉంటూ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ గా పని చేసారన్నారు. మృధుస్వభావి గా ఉంటూ నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



నివాళులర్పిస్తున్న నేతలు

## గాయపడ్డ వ్యక్తిని ఆస్పత్రికి తరలింపు

*మార్కెట్ యార్డ్ డైరెక్టర్*
*ఎంఆర్ శివరాములు ఉదారత..*

అగళి, అక్టోబర్ 27:
మండల పరిధిలోని రాగేలింగనపల్లి గ్రామానికి చెందిన నరసింహమూర్తి ఇంటి నిర్మాణంలో భాగంగా పై భాగం ఇంటిని నిర్మించే క్రమంలో సారవే మానుల కట్టమీద పనిచేస్తుండగా పైనుంచి కిందకి జారి పడడంతో కాలుకు బలమైన దెబ్బలు తగిలాయి. దీంతో నడవడానికి నరసింహమూర్తి ఇబ్బందులు పడుతున్నందున మధుగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం కుటుంబీకులు తీసుకెళ్లారు.అక్కడి వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం తుమకూరు సిద్ధార్థ ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న అగళి టిడిపి నాయకుడు మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు తన సొంత కారులో గాయపడిన నరసింహమూర్తిని తుంకూర్ సిద్దార్ధ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతనికి డాక్టర్ సూచన మేరకు అవసరమైన మందులను ఇప్పించి వైద్య ఖర్చులకోసం రూ. 2000 రూపాయలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. దీంతో ప్రమాదంలో గాయపడిన వెంటనే స్పందించి ఎంతో కొంత ఆర్థిక సాయం అందించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములుకు, నరసింహమూర్తి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

### విగ్రహాల ప్రతిష్ఠ మడకశిర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ రోజు..
### ఎంపి పార్థసారథి..
### ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..
### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి...

**రోళ్ల, అక్టోబర్ 27 :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహల ప్రతిష్ఠ మడకశిర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ రోజని, వారి అడుగుజాడల్లో నడిచి ఆశయాలను కొనసాగిద్దామని ఎంపి పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మడకశిర పట్టణం బేగార్లపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల ప్రసాద్ రావు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, నందిగామ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రైల్వే కోడూరు విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,పామూరు ఎమ్మెల్యే అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కుమార్ రాజా, శ్రీకాకుళం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ఎమ్మెల్సీ గ్రీష్మ, పార్వతిపురం ఎమ్మెల్యే భువనేలా విజయ్ చంద్ర, పూతలపట్టు ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నలవల్ల విజయశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. సుదీర్ఘంగా పార్లమెంట్ సభ్యులుగా హోంమంత్రిగా పనిచేసి పాకిస్తాన్‌పై యుద్ధంలో భారత్ విజయం సాధించడానికి కీలక పాత్ర పోషించిన జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో వారి ఆశయాలను కొనసాగించే విధంగా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించారన్నారు. వారి అడుగుజాడల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశాలు కల్పించినందుకు ఇంతమంది ప్రజాప్రతినిధులుగా సభ వేదికపై కూర్చున్నామన్నారు. అంబేద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఇంత అద్భుతంగా సహచర శాసనసభ్యులు , గౌరవ ఎంపీలు రావడం సంతోషంగా ఉందన్నారు. కులాలు మతాలు, ప్రాంతాలకతీతంగా సమాన హక్కుల్ని కల్పించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కం అన్నారు. భారత రాజ్యాంగం అందరి తలరాతలు మార్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి గూగుల్ సంస్థను తెస్తే, రాష్ట్రానికి మేలు జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని సంతోషపడకుండా జగన్మోహన్ రెడ్డి విమర్శిస్తున్నారన్నారు. గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం గోలీలాట ఆడడం అనుకున్నావా జగన్ అన్నారు. ఇంతమంది శాసనసభ్యులం, ఎంపీలం, శాసనమండలి సభ్యులమయ్యామంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భిక్ష , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు అన్నారు. ప్రజల ఆశీస్సులు , అర్హత కలిగించిన దేవుడు అంబేద్కర్ అయితే మాకు అవకాశం కల్పించిన దేవుడు చంద్రబాబు నాయుడన్నారు._ మీకు స్ఫూర్తి ఎవరని అడిగితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిక కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు డైరెక్టర్లు, జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజాప్రతినిధులపై పూలవర్షం కురిపిస్తున్న నాయకులు. ఎమ్మెల్యే ఎంపీలను సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ తిప్పేస్వామి, గుండుమల జయప్ప

## ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు

**నల్లచెరువు, అక్టోబర్ 27 :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి.ఎఫ్) ఆధ్వర్యంలో అండర్ 17 మరియు అండర్ 14 బాల బాలికల విభాగం నందు విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ క్రీడా పోటీలలో వాలీబాల్,కబడ్డీ,కోకో చెస్ అథ్లెటిక్స్ వంటి క్రీడలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్, కోకో,చెస్,కబడ్డీ, నందు విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.మండల స్థాయిలో నిర్వహించిన అండర్ 17 మరియు అండర్ 14 పోటీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు,ఉభిచర్ల,తవలంమర్రి పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు త్వరలో డివిజనల్ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజగోపాల్, లక్ష్మీనారాయణ, గౌస్ ఖాన్ అశోక్ రెడ్డి పిడిలు,లలిత,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారని మండలకోర్డినేటర్ వాదులపల్లి షఫీ తెలిపారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నంబులపూలకుంట, అక్టోబర్ 27:**
ధనియాని చెరువు సబ్ సెంటర్ పరిధిలోగల పుల్లగూరవాండ్లపల్లిలో సోమవారం విష జ్వరాల రాకుండా ముందు జాగ్రత్త చర్యల్లో తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్త ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని ఆరోగ్య కార్యకర్త ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే ప్రాముఖ్యతను వివరించచారు. ప్రతి ఒక్కరు తాగే నీటిని కాచి చల్లార్చి తాగాలని, ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద ఇంటి చుట్టుప్రక్కల పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి రోజు సాయంకాలం సమయంలో వేపాకు పొగను. వేసుకోవాలన్నారు. దోమతెరలు వాడాలని, దోమలు వృద్ధి పెరగకుండా ఇంటిలో తొట్లు, కుండలు,డ్రమ్ములు,వారానికి ఒకసారి శుభ్రంగా కడిగి ఆరబెట్టి నీటిని పట్టుకోవాలన్నారు. అలా చేయడం వలన లార్వాలను నిర్మూలించుకోవాలని, ఇంటి చుట్టుపక్కల ఇంటి బయట ఇంటిపైన,పాత టైర్లు,పనికిరాని వస్తువులు కొబ్బరి చిప్పలు, ఫ్లవర్ వాజులు, కూలర్లు, ఫ్రిడ్జ్ ట్రేలు,ఇలాంటి వాటిలో లార్వా ఎక్కువగా వృద్ధి చెంది వాటి వలన డెంగ్యూ,మలేరియా,లాంటి విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమలను నియంత్రించుకోవాలని, లార్వాలను నిర్మూలించుకోవాలని తెలియజేయడం జరిగింది, మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



నీటి డ్రమ్ములను పరిశీలిస్తున్న ఆరోగ్య కార్యకర్త ఆదినారాయణ

## హర హర మహాదేవ శంభో శంకర

*మారుమోగిన శ్రీ జడే శంకరేశ్వరస్వామి ఆలయం..*



**అగళి, అక్టోబర్ 27:**
కార్తీక మాసం మొదటి సోమవారంను పురస్కరించుకొని మండల కేంద్రంలో వెలసిన పురాతన జడే శంకరేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక శోభ సంతరించుకుంది. హర హర మహాదేవ, శంభో శంకర అంటూ భక్తులు శివ నామస్మరణతో మారు మ్రోగింది.కార్తీక మొదటి సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు జడే శంకరేశ్వర స్వామికి పంచామృత తదితర అభిషేకాలు,నిర్వహించి రంగురంగుల పూలు పూలమాలలతో అత్యంత సుందరంగా అలంకరించి మహా నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వచ్చిన భక్తులకు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు వితరణ చేశారు.జడే శంకరేశ్వర స్వామి అంతరాలయంలో ప్రత్యేకంగా కలువ పువ్వులతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

# కూటమి పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం

**బత్తలపల్లి, అక్టోబర్ 27:**
వైద్య కళాశాలల ప్రైవేటైజేషన్, ప్రజలకు ఆరోగ్య భద్రత కరువైతుందని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోనూ, డి. చెర్లోపల్లి గ్రామంలో పార్టీ నేతలు మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారన్నారు స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంలో కోటి సంతకాలతో ప్రజలకు అతని రీతిలో వివరిస్తూ ప్రజా మద్దతును కూడగట్టుకుంటున్న వైసీపీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు వైద్య విద్యనభ్యసించాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 17 వైద్య కళాశాలలను తీసుకువచ్చారన్నారు. మిగిలిన కళాశాలలు కూడా కొంతమేర పనులు మిగిలి ఉన్నాయన్నారు. వాటిని పూర్తి చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయాలని చూడడం



వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారీ, మండల ఉపాధ్యక్షులు బ్యాట్ల పెద్దయ్య, మాజీ జెడ్పీటీసీ అక్కం నరసింహులు, బీసీ వింగ్ అధ్యక్షులు మండల నరసింహులు , గ్రీవెన్స్ వింగ్ అధ్యక్షులు ఈడిగ కాసెప్ప, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, విద్యార్థి వింగ్ అధ్యక్షులు చైతన్యరెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు చల్లా కృష్ణమనాయుడు బిల్లే సూరీ, వెంకటరంగారెడ్డి,సాకే సురేష్, సోమశేఖర్,లోకేష్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంత జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి

### బీజేపీ నేత పోతుల సురేష్ ..

**బత్తలపల్లి, అక్టోబర్ 27:**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిజెపి బలోపేతనానికి కృషి చేస్తానని బిజెపి నేత పోతుల సురేష్ స్పష్టం చేశారు. సోమవారం బత్తలపల్లిలో బీజేపీ మాజీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప ఆధ్వర్యంలో మండలంలోని బడుగు బలహీన వర్గాల నేతలతో పోతుల సురేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్సలైట్ ఉద్యమంలోనూ తాను బడుగు బలహీన వర్గాల కోసమే పనిచేశానని పోతుల సురేష్ తెలిపారు. గన్ను వదిలి జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత మొదట టీడీపీలో, ఆపై వైఎస్ఆర్‌సీపీ లోకి వెళ్లినట్లు పేర్కొన్నారు. అయితే, వైఎస్ఆర్‌సీపీలోని సిద్ధాంతాలు, నిర్ణయాలు, భావజాలంతో ఇమడలేకపోయానని, పేదల పక్షాన పోరాడే అవకాశం ఇవ్వకపోవడం వల్లనే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని అన్నారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సమక్షంలో రాష్ట్ర బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో తన సతీమణి, ఎమ్మెల్సీ పోతుల సునీతమ్మతో కలసి తాను పార్టీ కండువా కప్పుకున్నట్లు ఆయన తెలిపారు. బీజేపీలో చేరిన తర్వాత, ఉమ్మడి అనంత జిల్లాలో తనకు అధిక సంఖ్యలో సుపరిచితులు ఉండటంవల్ల, ఈ జిల్లాలోని బడుగు బలహీన వర్గాలకు తోడుగా నిలవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో కలిసి పార్టీని బలోపేతం చేసి, పేదలకు, బలహీన వర్గాలకు తన వంతు సహాయంగా అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర సహాయ సహకారాలతో తలపెట్టినట్లు తెలిపారు.తన లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు



బడుగు బలహీన వర్గాల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పోతుల సురేష్

చేస్తున్నట్లు పోతుల సురేష్ వెల్లడించారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా పర్యటిస్తూ, బడుగు బలహీనవర్గాల నేతలను కలుస్తున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 9వ తేదీ సభ అనంతరం బెంగళూరు రోడ్‌లో కియా ప్రాంతంలో ఒక కార్యాలయాన్ని కూడా ప్రారంభోత్సవం చేస్తానని తెలిపారు. ఈ ఆఫీసు ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు ఆకులేటి వీరనారప్ప, బీజేపీ ధర్మవరం అసెంబ్లీ మాజీ కన్వీనర్ కావేటి మల్లికార్జున, జనసేన మండల అధ్యక్షులు పురం శెట్టి రవి, బత్తలపల్లి మండలం యువమోర్చా అధ్యక్షులు బొంతల ఉజ్జనప్ప, మండల బీజేపీ ఉపాధ్యక్షులు సాకే సురేషు, బీజేపీ సీనియర్ నాయకులు బెస్త నాగరాజు, మనోజ్, అరటికాయల వెంకటస్వామి, శ్రీనివాసులుశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నారాయణ .. సీపీఎం సదస్సుకు హాజరైన ప్రతిపక్ష పార్టీ నేతలు ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 27 :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ విమర్శించారు. సోమవారం పెద్దకడబూరు గ్రామంలోని సొసైటీ ఆవరణలో సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న ఆధ్వర్యంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవదాసు అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు రామలింగారెడ్డి, నరవ విరుపాక్షిరెడ్డి, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, టీడీపీ మండల ఉపాధ్యక్షులు నలమల విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు, వామపక్ష నాయకులు భాస్కర్ యాదవ్, పరమేష్, వీరేష్, జయరాజు, ఉప్పర ఈరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో




సదస్సులో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న. సీపీఎం సదస్సుకు హాజరైన వివిధ పార్టీల నాయకులు, ప్రజలు

నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెద్దకడబూరులో అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు శాశ్వత డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, అంబేద్కర్ విగ్రహం ముందు సీసీ రోడ్డు వేయాలన్నారు. పెద్దకడబూరులోని కల్లుకుంట ముఖద్వారం నుండి రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు వేయాలని, కల్లుకుంట గ్రామం నుంచి పెద్దకడుబూరు వరకు తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే కల్లుకుంట నుండి ముచ్చిగిరి వరకు తారు రోడ్డు వేయాలని, నౌలేకల్, పెద్దకడబూరులలో ఉన్న ఎస్ఎస్ ట్యాంక్ ల వద్ద ఫిల్టర్ బెడ్ లను మార్చాలని, అలాగే నీటిని శుభ్రపరచి విడుదల చేయాలన్నారు. బసలదొడ్డి గ్రామంలో ఎస్ఎస్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి బసలదొడ్డి, నాగాలపురం, తాండా, ఓం నగర్, హులికన్వి, చిన్నతుంబలం గ్రామాలకు తాగునీరు అందించాలని కోరారు. కంబళదిన్నె గ్రామంలో ఎస్ఎస్ ట్యాంక్ ఏర్పాటు చేసి కంబళదిన్నె, జాలవాడి, దొడ్డిమేకల, కొత్త గొల్లలదొడ్డి, హెచ్ మురవణి, కంబదహాల్, రాగిమాన్ దొడ్డి, హనుమాపురం గ్రామాలకు తాగునీరు అందించాలన్నారు. కంబళదిన్నె గ్రామం నుండి ఎమ్మిగనూరు వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని, చిన్నతుంబలం గ్రామంలో సీపీఎం ఆఫీస్ నుండి అరవెంటి బసప్ప దేవాలయం వరకు రోడ్డు వేయాలని తెలిపారు. బాపురం ఎర్రగుంట నుండి ఉప్పువాగు వరకు రోడ్డు వేయాలన్నారు. మండలంలో 26 గ్రామాలలో అర్హులైన పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని, అలాగే మండలంలో 26 గ్రామాలలో గత ప్రభుత్వంలో కట్టించిన ఇండ్లకు వెంటనే పెండింగ్ బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వలసలు ఆపాలని, 200 రోజులు పనులు కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి వరప్రసాద్

## సీసీఐ ద్వారా త్వరలో పత్తి కొనుగోలు ప్రారంభం

### కోసిగి మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్

**కోసిగి, అక్టోబర్ 27 :** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సిసిఐ) ద్వారా త్వరలో పత్తి కొనుగోలు ప్రారంభమవుతాయని వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. ఈ విషయం పై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులందరూ పంట నమోదు చేసుకున్న తర్వాత రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదిస్తే సీఎం ఆప్ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని రిజిస్ట్రేషన్ తర్వాత రైతులు తమ ఆండ్రాయిడ్ చెరవాణిలో అమ్మ కము తేదీ కొరకు స్లాట్ బుకింగ్ చేసుకోవలసి ఉంటుందని, స్లాట్ బుకింగ్ తేదీన తమ పత్తిని జిన్నింగ్ మిల్లు దగ్గరకు తీసుకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. రైతులు రిజిస్ట్రేషన్ కొరకు సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని పత్తిలో తేమశాతం, నాణ్యత సిసిఐ మార్గదర్శకాల మేరకు ఉంటే గరిష్ట ధర అనగా 8110 రూపాయల వరకు రైతులు తమ పత్తిని అమ్ముకోవచ్చని తెలిపారు. అలాగే రైతులు రాబోయే మూడు రోజులు మొంతా తుఫానుపై అప్రమత్తత కలిగి ఉండాలని కోత కోసిన ధాన్యాన్ని తార్పాలతో కప్పి ఉంచుకోవాలని, కోత దశకు వచ్చిన పంటలను కోత కోయకుండా వర్షాలు పూర్తయ్యే వరకు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాపురం, సాతనూరు, కోసిగి రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## ఆవాజ్ యోజనా పథకం గడువు పెంపు పట్ల హర్షం

### బిజెపి నాయకులు గురురాజు దేశాయ్.. దయాసాగర్ ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 27:** ప్రధానమంత్రి ఆవాజ్ యోజనా పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన వారికి ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక అవకాశం కల్పించిందని బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్, దయాసాగర్ అన్నారు. రాష్ట్ర ప్రజలమీద అబిమానం చూపిన ప్రదానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అభ్యర్థనతో నరేంద్ర మోడీ ఆదేశాలమేరకు కేంద్రప్రభుత్వం వచ్చేనెల నవంబర్ 5 వరకు వరకు గడువు పెంచింది. అర్హులైనవారు గృహనిర్వాహణ శాఖ కార్యలయంలో దరకాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని ఎమ్మిగనూరు ప్రజలు సద్వినియోగం చేసుకొవలసిందిగా కోరారు. ఈ పథకం వలన రాష్ట్రంలో దాదాపుగా 05 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎల్ఎల్‌సి కాలవ చైర్మన్ రామన్న, ఎస్‌సికాలనీ బిజెపి నాయకులు కె శివ, డానియల్ , సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవడం అందరి బాధ్యత

### వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 27 :** ఏపీలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తించుకోవాలని వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో పీపీపీ విధానాన్ని నిరసిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలు మంజూరయ్యాయని, ఇందులో ఏడు కళాశాలలను అప్పటి



కంబదహాల్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి చేసి క్లాసులు ప్రారంభించారన్నారు. అయితే తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు, పేదలకు ఉచిత వైద్యం దక్కకుండా చేయడానికి పీపీపీ విధానం తీసుకొని వచ్చి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమయిందన్నారు. దీనిని నిరసిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు మొదలుపెట్టిందని తెలిపారు. దీనిలో భాగంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 17 నెలల్లోనే కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దస్తగిరి, ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షులు ఖాజా, వైసీపీ మండల కార్యదర్శి పెద్ద దస్తగిరి, వైసీపీ నాయకులు వరస్వామి, రంగస్వామి, భీమన్న, రాజు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ రహదారి గుంతల మయం

### విద్యార్థులు, ఉపాధ్యాయుల అగచాట్లు..

**కోసిగి, అక్టోబర్ 27 :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కోసిగి ఏపీ మోడల్ స్కూల్ రహదారి నీటి గుంతలో పిచ్చి మొక్కలు నాటుతూ సోమవారం నాడునిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మల్లికార్జున మండల మహిళా కన్వీనర్ రేక,సంగీతలు మాట్లాడుతూ కోసిగి నుండి 2, కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ కు వివిధ గ్రామాల నుండి ప్రతిరోజు చాలా మంది విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తుఉంటారని, పాఠశాల ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పాఠశాల వరకు రోడ్డు లేకపోవడంతో బాధాకరం అన్నారు. గుంతలు పడ్డ మట్టి రోడ్డుపై నిత్యం నరకయాతన పడుతూ విద్యార్థులు పాఠశాలకు వెల్లుతున్నారన్నారు. అయితే ప్రజాప్రతినిధులు, కానీ ప్రభుత్వ అధికారులు, గానీ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు, పెద్ద పెద్ద సభలలో నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులు అని చెప్తుంటార కానీ పాఠశాలకు వచ్చి విద్య బోధించే ఉపాధ్యాయులు సైతం రాకపోకలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆలాగే కొంతమంది ఉపాధ్యాయులు కూడా ఈ రోడ్డుపై పడి నడుములు కాళ్లు చేతులు విరిగిన హాస్పిటల్ లో వైద్య చికిత్స చేయించుకున్నారన్నారు. అయినా కూడా అధికారులకు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మెయిన్ రోడ్డు నుండి ఏపీ మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్ ఏర్పాటు చేయాలి వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చుడుతామని వారు హెచ్చరించారు.




రోడ్డు బాగుచేయాలని నిరసన తెలుపుతున్న విద్యార్థినీలు



వైకాపా నేతలను పరామర్శిస్తున్న నియోజకవర్గం ఇన్చార్జి రేణుక

## వైకాపా నేతలకు పరామర్శ

### నియోజకవర్గం ఇన్చార్జి రేణుక..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 27:** నందవరం మండల కేంద్రంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్ తాత కుమారుడు తాహెర్ , చేనేత కార్మికుడు కుర్ని విజ్జన్నని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక పరామర్శించారు. పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ , నియోజకవర్గ నాయకులు కె.ఆర్. మురహరి రెడ్డి, నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్‌తో కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన అన్ని సహాయాలు అందించేందుకు పార్టీ తరఫున భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామాకోటేశ్వర్ రెడ్డి జిల్లా చేనేత అధ్యక్షులు ఎం.కె. శివ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ గారు, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప రమేష్ గౌడ్ , ఎల్లగౌడ్ కిరణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైకాపా నేతలను పరామర్శిస్తున్న నియోజకవర్గం ఇన్చార్జి రేణుక

## ఆర్డీఎస్ కుడి కాలువ పోరాటంలో అందరూ కలిసి రావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు ..

**కోసిగి, అక్టోబర్ 27 :** ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం వెంటనే చేపట్టాలని భవిష్యత్తులో జరిగే పోరాటంలో పార్టీలకతీతంగా ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజాసంఘాల నాయకులు అందరు కలిసి రావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. .సోమవారం కోసిగిలో శ్రీ సిద్ధారుడా స్వామి ఆశ్రమంలో మండలానికి సాగునీరు తాగునీరు అందించి వలసలు నివారించాలని కోరుతూ సిపిఎం మండల నాయకులు వీరేష్ అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు కు సంఘీభావం తెలపడానికి సిపిఐ కోసిగి మండల నాయకులు గోపాల్ ఏఐవైఎఫ్ నాయకులు రాజు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం కన్వీనర్ నాగరాజు హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోసిగి మండలం అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడి ఉందని ఇక్కడ రైతులుకు సాగునీరు లేక కేవలం వర్షాధారం మీద ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారని దీంతో కేవలం నాలుగు నెలలు మాత్రమే వ్యవసాయ పనులు ఉంటాయని మిగతా రోజుల్లో బతకడానికి ధూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆయన అన్నారు .కోసిగి మండలానికి సాగునీరు కు పుష్కలంగా అవకాశాలు ఉన్న పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ మండలం నిత్యం కరువు కాటకాలకు గురవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో దిద్ది, మూగలదొడ్డి, బెల గల్ ,గ్రామాల్లో లిఫ్ట్ లో ఏర్పాటుచేసినప్పటికి అధికారుల నిర్లక్ష్యం కారణంగా లిఫ్ట్ లు పనిచేయడం లేదని ఆయన విమర్శించారు .పులికనుమ ప్రాజెక్టు కు ప్రత్యేక తూము ఏర్పాటు చేసి కోసిగి చుట్టుపక్క గ్రామాలకు సాగునీరు తాగునీరు అందించాలని చాలా కాలంగా ప్రజలు రైతులు కోరుతున్న పాలకులకు ప్రభుత్వానికి చెవికి ఎక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కావున ఎవరో వస్తారు ఏదో చేస్తారని మళ్ళీ మోసపోకుండా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఈ ప్రాంత ప్రాజెక్టుల కొరకు ఈ ప్రాంత సాగునీరు తాగునీరు కొరకు ప్రజలు రైతులు ప్రజాసంఘాలు పార్టీలకతీతంగా భవిష్యత్తులో జరిగే పోరాటంలో అందరూ కలిసి రావాలని ఆయన కోరారు .సిపిఐ పార్టీ నాయకులు మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సాగునీరు తాగునీరు అందించాలని వలసల నివారించాలని మరియు మండల సమగ్ర అభివృద్ధి కోరుతూ సిపిఎం చేసే పోరాటం జయప్రదం కావాలని కోరుకుంటూ మేము సంఘీభావం తెలుపుతున్నామని అదేవిధంగా భవిష్యత్తులో జరిగే పోరాటంలో పాల్గొంటామని వారి సందర్భంగా తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో సిపిఎం కోసిగి మండల కన్వీనర్ రాముడు నాగేంద్ర గోపాల్ కెవిపిఎస్ నాయకులు జేజప్ప రైతు సంఘం నాయకులు పూజారి శ్రీనివాసులు కుంకుమ బొట్టు తాయన్న ఆటో యూనియన్ నాయకులు వెంకటేశులు చిన్నాన్న మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేసులు

## పెద్దకడబూరులో కూలిన మట్టి మిద్దె

### పరిశీలించిన వీఆర్వో నరసప్ప..

**పెద్దకడబూరు, అక్టోబర్ 27 :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దకడబూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ యందు జె. మరియమ్మ భర్త జోమన్నకు చెందిన మట్టి మిద్దె సోమవారం తెల్లవారుజామున కూలిపోయింది. అయితే ఈ సమయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తం కావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా తడిచి మట్టి మిద్దె కూలిందని బాధిత కుటుంబ సభ్యులు విలేఖరుల ముందు వాపోయారు. మట్టి మిద్దె కూలిన విషయాన్ని స్తానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో బాధితురాలు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ఆదేశాల మేరకు వీఆర్వో నరసప్ప కూలిన మట్టి మిద్దెను పరిశీలించారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ భారీ వర్షాలకు దెబ్బతిని కూలిపోయిన మట్టి మిద్దె ఘటనపై ప్రాథమిక నివేదిక తయారు చేసి తహసీల్దార్ కు అందజేస్తానని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.



కూలిపోయిన మట్టి మిద్దెను పరిశీలిస్తున్న వీఆర్వో నరసప్ప



ఎస్సీ కాలనీలో భారీ వర్షాలకు కూలిన మరియమ్మకు చెందిన మట్టి మిద్దె



భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు

**నందలూరు, అక్టోబర్ 27 :**
మండలంలోని శివాలయాలలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఉదయం నుండే ఆలయాలలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. పొత్తపి, టంగుటూరు, చింతకాయలపల్లె, లేబాక, నందలూరు లోని ఉల్లంగేశ్వర స్వామి, నారాయణరాజుపేట లోని ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## వృద్ధాశ్రమానికి మంచం వితరణ

**నందలూరు, అక్టోబర్ 27 :**
దివంగత కొత్తపల్లి రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం నందలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారి కుమారుడు కొత్తపల్లి రాజా చారి మాధవరం లోని (మృకుంద ఆశ్రమం) అనాథ వృద్ధుల అవసరార్థం రెక్ లైనర్ మంచము ను సోమవారం వితరణగా అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కొత్తపల్లి రాజా చారి, కుర్రా మణి యాదవ్, గురు ప్రసాద్, గంధం గంగాధర్, సురేష్,తాటి సుబ్బరాయుడు , సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమానికి మంచం అందజేస్తున్న దృశ్యం.

## మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

*వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ..*

**అట్లూరు, అక్టోబర్ 27:**
ప్రమాదవశాత్తు సగలేరు నదిలో గల్లంతై మృతి చెందిన మండలంలోని బోడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అట్లూరుమండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ ముదుమాల ప్రభాకర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నవోలు బ్రహ్మానంద రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభాకర్ అదే గ్రామానికి చెందిన మహిళ అంత్యక్రియలకు డప్పు



వాయించేందుకు వెళ్లి సమీపంలోని సగిలేరు నదిలో కాళ్లు కడుక్కుంటున్న క్రమంలో జారిపడి ప్రమాదవశాత్తు సగిలేరు నదిలో గల్లంతైన విషయం విదితమే మృతుడు ప్రభాకర్ కు 5 మంది కుమార్తెలు భార్య సంతానం కలరు. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన ప్రభాకర్ మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడినట్లు అయింది కనుక ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అలాగే ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..*

**బద్వేల్, అక్టోబర్ 27:**
మొంథా తుఫాన్ నేపథ్యంలో కడప,బద్వేల్ నియోజకవర్గ ప్రజ లు అప్రమత్తంగా ఉండా లని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. బంగాళాఖాతం లో ఏర్ప డిన తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో కొన్ని మండలాల్లో సుమారు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు



వీచే అవకాశ ఉందని తెలిపారు. మంగళవారం నుంచి 29వ తేదీ వరకు ప్రజలు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలన్నారు. వర్షాల సమయాల్లో కాల్వలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లరాదన్నారు. లోతట్టు ప్రాంతాలు, శిథిల భవనాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులకు సూచించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుఫాన్ ముప్పును ఎదుర్కోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## కార్తీక సోమవారం సందర్భంగా శివాలయాలలో పాలాభిషేకాలు

**దువ్వూరు, అక్టోబర్ 27 :**
దువ్వూరులోని శివాలయం తో పాటు, మండలంలోని పలు శివాలయాలలో ఉదయం నుంచి భక్తులు వేకువజామున శివాలయాలకు చేరుకొని స్వామివారికి దీపంతులు వెలిగించి నైవేద్యాలు, కయా కర్పూరం , ముక్కు బడులు చెల్లించుకున్నారు. పలు దేవాలయాలలో అక్కడికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. హిందూ మతంలో కార్తీక మాసం ప్రత్యేకమైనది. సాక్షాత్తు భగవంతుడు శివునికి పరమపవిత్రమైన మాసం ఇది. ఈ కార్తీక మాస నెలలో సోమవారం నాడు ఉపవాసం ఉండి భగవంతుని పూజించి దానధర్మలు చేసినవారికి పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని అంటారు. కార్తీక మాసం సోమవారం నాడు ప్రారంభం అయితే అది ఒక విశేషం. సోమవారం పూట కార్తీక మాస ప్రారంభం శుభఫలితాలకు సంకేతమని పురోహితులు చెబుతున్నారు. అందుచేత కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం చాలా మంచిది.ఈ వారంలో ముత్తైదువులు భక్తిశ్రద్ధలతో శివునిని కొలిస్తే మాంగళ్య భాగ్యం చేకూరుతుందని విశ్వాసం. ఇంకా చెప్పాలంటే ఈ సోమవారాల్లో శైవభక్తులు నిష్ఠనియమాలతో శివునిని ఆరాధిస్తారు. సోమవారం సూర్యోదయానికి పూర్వమే బ్రహ్మీముహూర్తమున స్నానమాచరించి "హరహరశంభో" అంటూ శివుణ్ణి స్తుతిస్తే పాపాల నుంచి విముక్తి లభించడంతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయి. ఈ మాసమంతా ఉపవాసముండి శివునిని కొలిస్తే కైలాసవాసం సిద్ధిస్తుందని శాస్త్రోక్తం.దీనినే కార్తీక నత్తాలు అంటారు. సోమవారం ఉదయం స్నానాదికార్యక్రమాలను పూర్తి చేసుకుని, పొడిబట్టలు ధరించి మొదటగా దీపారాధన చేయాలి. అనంతరం శివునికి రుద్రాభిషేకం చేయించి శివవ్రత నియమాలను పాటించాలి. ఈ విధంగా చేయడం ద్వారా నిత్య సిరిసంపదలతో, సుఖసౌఖ్యాలతో వర్ధిల్లుతారని విశ్వాసం.



శివుడిని దర్శించుకున్న భక్తులు

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు

**నందలూరు, అక్టోబర్ 27 :**
కడప పట్టణం లోని మాంటిస్సోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఆదివారం జరిగిన అండర్ 14, అండర్ 17 బాల బాలికల జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో మండలం లోని పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. యేసుప్రియ, బి. నక్షత్ర అండర్ 14 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిరువురు నెల్లూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. అలాగే అండర్ 17 విభాగంలో కే. శివ మంజుల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయింది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో శివ మంజుల క్రీడాకారిణి పాల్గొనబోతోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.మాధవీ లత మాట్లాడుతూ, అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థినీలు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని,భవిష్యత్తులో జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరుతూ, ఎంపికైన విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి యం.సుస్మిత, పిఈటి పి.జగన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



*అండర్ -17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శివ మంజుల*
*అండర్ -14 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన యేసు ప్రియ,నక్షత్ర*

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు గురుకుల కళాశాల విద్యార్థిని ఎస్.నిత్య

**నందలూరు, అక్టోబర్ 27 :**
మండలంలోని మహాత్మ జ్యోతిభా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల లో సెకండ్ ఇయర్ (ఎం.పి.సి )చదువుతున్న విద్యార్థిని ఎస్.నిత్య ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో తన ప్రతిభ చూపి డిస్క్ త్రో, షాట్ పుట్ విభాగంలో హర్యానాలో జరుగునటువంటి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరి తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూఎస్.నిత్యతో పాటు ఫస్ట్ ఇయర్ సి.ఈ.సి చదువుతున్న టువంటి కె.మానస రాష్ట్ర స్థాయి పోటీలలో కాంస్య పతకాన్ని సాధించిందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థినులకు నీట్, జేఈఈ ప్రవేశాలకు ఈ పతకాలు ఉపయోగపడతాయని అలాగే మా పాఠశాల, కళాశాల చదువులకే కాకుండా క్రీడలకు కూడా పెద్ద పీట వేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.జి. సునీత,ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.



అథ్లెటిక్స్‌లో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

## శివ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**ఎల్ఎన్ పేట:, అక్టోబర్ 27 :**
పవిత్ర కార్తీక మాసం లో మొదటి సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.మండలం లోని లక్ష్మీ నర్సు పేట గ్రామంలోని అమృత లింగేశ్వర స్వామి ఆలయం, మోదుగ వలస లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, చిన్న కొల్లి వలస, పెద్ద కొల్లి వలస ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో,యంబరాం,బొత్తాడిసింగి, పెద్ద కోట,కోవిలాం,రావిచెంద్రి,కుశుమలపాడు, క్రొత్త పేట, శ్యామలా పురం, ఆర్ అండ్ ఆర్ కాలనీ,మల్లికార్జున పురం,సిద్దాంతం,బొర్రంపేట గ్రామాల్లో శివాలయాల్లో ఓం నమః శివాయ,హరిహర మహాదేవ శివ శంభో శంకర నామస్మరణ తో భక్తులు పూజలు చేశారు.వేకువ జామున నుండి భక్తులు ఆలయాలు ఎదుట బారులు తీరారు.ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయాలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.



అమృత లింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

## మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మండల ప్రత్యేక అధికారి హిదయాతుల్లా..**

**దువ్వూరు, అక్టోబర్ 27:**
మొంథా" తుఫాన్ నేపథ్యంలో కడప జిల్లాలో భారీ వర్షాలు కురువనున్నాయని, తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు మండల అధికారులు సిద్దంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి హిదయాతుల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో ఆఫీసులో మండల తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి, ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి, ఇతర మండల అధికారులతోకలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ "మొంథా" తుఫాన్ ప్రభావం కడప జిల్లాలో కూడా ప్రభావం ఉంటుందని మండలంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉన్నదన్నారు. సోమ,మంగళవారం రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు. "మొంథా" తుఫాన్ ప్రభావం వల్ల మండలంలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నరు. మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో తాహసిల్దార్ ఎంపీడీవో పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు. గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు, ఆహార సరఫరా, విద్యుత్, వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు, వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు. భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు,



మండల అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి హిదయతుల్లా

పారిశుధ్యంపై పంచాయతీ అధికారి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు.. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు. ఎంపీడీవోలు లతో పాటు.. సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఎంఈఓ భాస్కర్, విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్, వెలుగు సిసి అమర్నాథరెడ్డి, హౌసింగ్ సిబ్బంది రమణ,అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నదిలో జారిపడిన వ్యక్తి మృతదేహం లభ్యం

**అట్లూరు, అక్టోబర్ 27:**
మండలంలోని బోడిశెట్టిపల్లి, ముత్తుకూరు గ్రామ సమీపంలోని సగిలేరు నదిలో ఆదివారం గల్లం తైన ప్రభాకర్ అలియాస్ పెంచలయ్య(54) మృతదేహం సోమవారం సాయంత్రం లభ్యమైంది. సోమశిల వెనుక జలాలు సగిలేరు నది నుంచి బద్వేల్ ఫైర్ సిబ్బంది బోట్ సహాయం తో నదిలో విస్తృతంగా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య ల ఆదేశాల మేరకు అట్లూరు ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలానికి మైదుకూరు డిఎస్పి బద్వేల్ రూరల్ సిఐ లు



చేరుకొని ఎస్సై కు ఫైర్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ క్రమంలో నదిలో కి జారిపడిన సమీపంలో ప్రభాకర్ మృతదేహం నీటిపై తేలియాడుతూ కని పించడంతో వెంటనే బోటులో ఒడ్డుకు చేర్చారు. బోడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ ఆదివారం అదే గ్రామానికి చెందిన ఓ వృద్ధ మహిళ మృతి చెందడంతో అంత్యక్రియల్లో డప్పు వాయించేందుకు వచ్చారు అంత్యక్రియలు



ముగిసిన అనంతరం సగిలేరు నదిలో కాళ్లు కడుక్కునే క్రమంలో జారిపడి గల్లంతైన విషయం విదితమే. నది ఉధృతిలో సగిలేరునదిలో నీటి ప్రవా హానికి కొట్టుకొని పోయాడు. సోమవారం లభ్యమైన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బద్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*33వ వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్ ..*

**బద్వేల్, అక్టోబర్ 27:**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకపాలెంలో అనారోగ్యంతో బాల వెంకటయ్య మృతి చెందాడు.బాల వెంకటయ్య నిరుపేద కుటుంబం కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్చార్జ్ యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి ల సహకారంతో మృతుడు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం 33 వ వార్డు కౌన్సిలర్ మిత్తి కాయల సునీత యాదవ్ టిడిపి కార్యకర్తలు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు. పార్టీ తరఫున ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న 33వ వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్



నివాళులర్పిస్తున్న పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్ ..

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

*పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్ ..*

**బద్వేల్, అక్టోబర్ 27:**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని దిగువ పాలెంలో అనారోగ్యంతో సిద్ధినబోయిన రామయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్ కుటుంబానికి అండగా ఉంటానంటూ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్చార్ రితీష్ రెడ్డి ల సహకారంతోఆ కుటుంబాని కి 5000 వేల రూపాయలు సహాయాన్ని 33వ వార్డు కౌన్సిలర్ మిత్తి కాయల సునీత యాదవ్ మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు.

## ఎమ్మిగనూరులో వైకాపా రచ్చబండ కార్యక్రమం

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 27:**
ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటు చేతుల్లోకి అప్పగించే కుట్రను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన "రచ్చబండ, కోటి సంతకాల సేకరణ" మహా ఉద్యమం ఎమ్మిగనూరులో ఉత్సాహంగా సాగుతోంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు 24వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రామాంజినమ్మ , వార్డు ఇంచార్జ్ రుద్రాక్షల బజారి, పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు , మున్సిపల్ వైస్ చైర్మన్ బి. నజీర్ అహ్మద్ , జిల్లా ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్, జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ , పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు , పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయ బజారి, పార్టీ నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కార్యదర్శి జెరుబండి రఘువీర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్మిచారని, కానీ ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటు బినామీలకు అప్పగించే కుట్ర పన్నుతోందన్నారు. ప్రజల డబ్బుతో, ప్రజల కోసం నిర్మించిన ఆసుపత్రులను ప్రైవేటు ప్రయోజనాల కోసం ఉపయోగించడం ప్రజా వ్యతిరేక చర్య అని తీవ్రంగా విమర్శించారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించలని, వైద్య విద్య, ఆరోగ్య సేవల ప్రాధాన్యతను వివరించి సంతకాలు సేకరించాలన్నారు. ఎమ్మిగనూరులోనే 60 వేల సంతకాలు సాధించి ప్రజా బలాన్ని చూపిద్దాం' అని ఉత్సాహపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన సంతకాలను వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌కు సమర్పిస్తాం" అని తెలిపారు.



వైకాపా నాయకులను సన్మానించిన దృశ్యం

## కనిగిరి రిజర్వాయర్‌ను సందర్శించిన అధికారులు

**నెల్లూరు, అక్టోబర్ 27:**
బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని కనిగిరి రిజర్వాయర్‌ను ఇరిగేషన్ ఎస్ఈ దేశినాయక్, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఇన్చార్జ్ ఎంపీడీవో మంజులతో కలిసి సందర్శించారు. కనిగిరి రిజర్వాయర్ నీటి సామర్థ్యం పై స్థానిక ఇరిగేషన్ అధికారులను ఆరా తీశారు. తుఫాను ప్రభావంలో అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ దేశీ నాయక్ మీడియాతో మాట్లాడారు.తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండడంతో కనిగిరి రిజర్వాయర్ ను పరిశీలించడం జరిగిందన్నారు. రిజర్వాయర్ కు సుమారు 1000 క్యూసెక్కుల నీరు ఎగువ నుండి వస్తుందన్నారు.3.5 టీఎంసీల సామర్థ్యం గల కనిగిరి రిజర్వాయర్ ప్రస్తుతం 2.4 టీఎంసీల నీటిమట్టం ఉందన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా 500 క్యూసెక్కుల నీటిని పైడేరు కాలువ ద్వారా విడుదల చేశామని తెలిపారు. సాయంత్రం లోగా 2000 క్యూసెక్కులు నీరు పైడేరు కాలువకు విడుదల చేసే అవకాశం ఉందన్నారు.పైడేరు కాలువ కు అనుసంధానం ఉన్న మండలాలలో అధికారులను కూడా అప్రమత్తం చేస్తామని చెప్పారు.ఆయన వెంట ఇరిగేషన్ డి జయ రామ్,ఇరిగేషన్ రెవిన్యూ అధికారులు ఉన్నారు.


కనిగిరి రిజర్వాయర్‌ను సందర్శించిన ఇరిగేషన్ ఎస్సీ, తహశీల్దార్, ఇంచార్జి ఎంపీడీవో

## ప్రజలు అప్రమత్తంగాఉండాలి
### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు,అక్టోబర్ 27:**
మొంతా తుఫాను నేపథ్యంలో నెల్లూరు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండనున్న తరుణంలో రక్షణ చర్యలతోనే నష్టాన్ని తగ్గించవచ్చని ఆయన తెలిపారు. అధికారులు కూడా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని అన్నారు.రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, మెడికల్ అండ్ హెల్త్, ఐసిడిఎస్ శాఖల అధికారులు, సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రజలకు సహాయం అందించేందుకు 24 గంటలు పనిచేసేలా జిల్లా కలెక్టర్ కంట్రోలు రూమ్ ను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 0861-2331261, 7995576699 నెంబర్లలో ప్రజలు సహాయం కోసం ఫోన్ చేయాలని సూచించారు. ప్రజలు విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు తాకవద్దని, రహదారులపై ప్రయాణించే సమయంలో మాన్‌హెూల్స్, డ్రైనేజీల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.పాత గోడలు, కూలే ప్రమాదం ఉన్న ఇళ్లలో ఉండొద్దని, వర్షం సమయంలో చెట్ల కింద నిలబడవద్దని పేర్కొన్నారు. పెన్నానది పరివాహక సమీప ప్రాంతాల్లోని ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## పెన్నా పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఐ నాయకులు

**నెల్లూరు, అక్టోబర్ 27:**
పెన్నా నది పరివాహక ప్రాంతంలో ముఖ్యంగా వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి కాలనీ భగత్ సింగ్ కాలనీలలో పెన్న నీరు ప్రవహించకుండా ఉండేందుకు నిర్మిస్తున్న కాంక్రీట్ వాల్ పూర్తి చేయటంలో గత ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం వలన గతంలో వర్షాల సమయంలోనే కాక ఆ ప్రాంతంలో ఇరువురు పిల్లలు తల్లులు కూడా ఆ నీటిలో పడి మృతి చెందిన విషయం తెలిసింది. ఈరోజు ఇంత పెద్ద ఎత్తున వరద ప్రధా ప్రభా ప్రవాహం వస్తుంటే అక్కడ తగిన ఏర్పాటు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమైనారని మంత్రి నారాయణ ఆ ప్రాంతంలో పలుసార్లు పర్యటించారు కానీ ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు నీటిపాలకులు కూడా చేస్తున్నారని ప్రస్తుతం ఈ తుఫాన్ ప్రభావం వల్ల వరద నీరు ఎక్కువగా వస్తే ఆ ప్రాంతంలోని ప్రజలందరూ పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ముఖ్యంగా మంత్రి స్థానిక శాసనసభ్యులు నారాయణ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని దానిని వెంటనే నిర్మాణం చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతంలోని ప్రజలకు రక్షణ కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాలకొండయ్య షాన్వాజ్ సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రామరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్, వెంకటేశ్వరపురం భ%ె%గత్ సింగ్ కాలనీ ప్రాంతంలో కాంక్రీట్ వాల్ నిర్మాణం పనులు పలువురు సిపిఐ కార్యకర్తలు పెన్నా నని పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు.


పెన్నా పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఐ నాయకులు

## తుఫాన్‌తో జాగ్రత్తగా ఉండాలి
### వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి..

**నెల్లూరు, అక్టోబర్ 27:**
తుఫాన్ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం పేడూరు గ్రామంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని అన్నారు. కూటమిపాలనలో ఎక్కడ చూసినా అవినీతి తప్ప, అభివృద్ధి కనిపించడం లేదన్నారు. తరచూ వర్షాలు కురుస్తూ, అనేక ఇబ్బందులు పడుతూ, రైతులు తాము పండించుకున్న పంటకు కనీసం మద్దతు ధర అందక ఇబ్బందుల పాలయ్యారన్నారు. కూటమిపాలనలో రైతులకు యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని, రైతులు ధాన్యం అమ్ముకున్న తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెలుస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.రైతులకు పెట్టుబడి సహాయం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందిస్తామని చంద్రబాబు మోసం చేశారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది.అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇటీవల మృతి చెందిన కసిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.


పేడూరు గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి

## గోల్ల రమేష్ కుటుంబానికి కడసారి వీడ్కోలు

### గోల్ల రమేష్, అనూష, శశాంత్ ,మన్విత్ పార్థివ దేహాలకు, ఘన నివాళి
### కన్నీరు పెట్టుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..
### అంతిమయాత్రలో పాల్గొన్న కూటమి నాయకులు, గ్రామస్తులు..
### మాలకొండయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం..


మృతదేహాల వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి(వింజమూరు), అక్టోబర్ 27:**
కర్నూలు బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతైన వింజమూరు మండలం గోళ్లవారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాన కార్యకర్త గోళ్ల రమేష్,అనూష శశాంత్, మన్విత్ అంతిమయాత్రలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కాలినడకన పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. సోమవారం నాడు జరిగిన అంత్యక్రియలకు ముందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్, గోళ్ల రమేష్, అనూష, శశాంత్, మన్విత్, పార్ధువ మృతదేహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ప్రమాదం జరిగిన రోజు నుండి గోళ్లవారిపల్లె గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఆరోజు రాత్రి వరకు అక్కడే ఉండి వారి కుటుంబానికి అండగా ఉన్నారు.ప్రమాద ఘటన తెలుసుకుంటూ, మృతదేహాలను తీసుకొచ్చేందుకు కృషి చేశారు.మూడు రోజుల పాటు అన్నీ తానై ఎమ్మెల్యే చూసుకున్నారు. ఆదివారం రాత్రి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా వచ్చిన మృతదేహాలకు, ఐస్ బాక్స్ లో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు.మొదటి రోజు నుండి చివరి వరకు అన్నీ ఖర్చులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ భరించారు.శోకసముద్రంలో ఉన్న కుటుంబానికి ధైర్యాన్ని చెపుతూ,ఎన్డీఏ కూటమి నాయకులు,గ్రామస్తులు, బంధుమిత్రులను, సమాయత్తపరిచి ఘనంగా అంత్యక్రియల్లో కాకర్ల పాల్గొన్నారు.కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఆపద్బాంధవుడు, ఆత్మబంధువుగా నిలిచారు. గోళ్ల రమేష్ కుటుంబానికి కడసారి కన్నీటి వీడ్కోలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసినటువంటి రమేష్ కుటుంబం. ఒక మంచి ఆత్మీయున్ని కోల్పోవడం చాలా బాధగా ఉంది. ఇలాంటి కష్టం ఎవరికి రాకూడదని,కష్టకాలంలో వారి కుటుంబానికి అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గోళ్ల మాలకొండయ్య, కుటుంబానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందించడం జరిగిందన్నారు.నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి, విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఐదు లక్షలు, కాకర్ల చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా తాను ఒక మూడు లక్షలు, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తరపున వారి కుటుంబాన్ని పరామర్శించి స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలు అందించడం జరిగిందన్నారు.ఇవి కాకుండా బస్సు ఇన్సూరెన్స్, వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని, అవి కూడా తొందరలోనే అందుతాయి అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల్లో ఎక్స్‌గ్రేషియా అందించడం జరుగుతుందన్నారు. ఆర్థికపరంగా,భరోసా ఉన్నప్పటికీ,వారిని అన్ని విధాల ఆదుకునే బాధ్యత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తీసుకుంటున్నట్లు తెలిపారు. మృతి చెందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ప్రత్యేకంగా పోలీస్ వారికి మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు,కే శ్రీనివాసులు నాయుడు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ,స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


గోల్ల రమేష్, అనూష, శశాంత్ ,మన్విత్ పార్థివ దేహాలను తరలిస్తున్న దృశ్యం.
అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి


### కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 27 :**
'మొంథా' తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ నిరంతరంపర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు.మొంథాతుఫాన్ ను ఎదుర్కొనేందుకు చేపట్టిన చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై సోమవారం రాత్రి అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఈ రోజు రాత్రి (సోమవారం) నుండి మంగళవారం ఉదయం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, ప్రాజెక్టుల వద్ద నిరంతరం గస్తీ ఉండేలా సిబ్బంది ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నందు సిబ్బంది ..తమకు కాల్స్ వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు వచ్చే అవకాశం ఉంటే వెంటనే సమీపంలో ఉన్న పునరావాస కేంద్రాల్లోకి తరలించాలన్నారు. ఈ కేంద్రాల్లో ఉన్నవారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా మంచి భోజనం, తాగునీరు, బెడ్స్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఏ చిన్న సమస్య వచ్చినా ఏ సమయంలో అయినా నేరుగా తనకే ఫోన్ చేసి చెప్పాలని కలెక్టర్ అన్నారు. సోమశిల, టిజిపి, చెరువుల ప్రస్తుత పరిస్థితిని ఆయా శాఖాధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు కలెక్టర్ జారీచేశారు. ఈ వర్షాల వల్ల కూరగాయలు, పాలు, తాగునీరు, రేషన్ ..లకు ఇబ్బంది కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, కందుకూరు సబ్ కలెక్టర్ తో పాటు ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ శుక్లా. హాజరైన అధికారులు

మొంథా తుఫాను తీవ్రత నేపథ్యంలో
## అధికారులు అందుబాటులో ఉండాలి

### లోతట్టు ప్రాంతాలను గుర్తించి సహాయ శిబిరాలు..
### సహాయ శిబిరాల్లో ఆహారం, నీరు సిద్ధంగా ఉంచండి ..
### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..


మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, అక్టోబర్ 27:**
మొంథా తుపాను తీరం దాటే వరకు తీర ప్రాంత మత్స్యకారులు , పెన్నా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.తుఫాను తీవ్రత నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకుంటూ చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులు మరియు నాయకులకు సూచనలు సలహాలు అందిస్తున్నారు.తుఫాను తీరం దాటే సందర్భంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అందుబాటులో ఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ప్రజలను సహాయ శిబిరాలకు తరలించాలని సూచించారు.వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని కోరారు. సహాయ శిబిరాల్లో ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయంగా జనరేటర్లు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు.భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వస్తే పెన్నా నది పొర్లు కట్టలు మరియు చెరువు గట్లకు గండ్లు పడే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూటమి పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు సహాయ చర్యలకు సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. తుఫాను నేపథ్యంలో తీర ప్రాంత మరియు పెన్నా పరివాహక గ్రామాల ప్రజల భద్రత కోసం ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటుందని ఎవరు ఆందోళన చెందవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులతో సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారన్నారు.
తుఫాన్ ముప్పు ఎదుర్కోవడానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవసర సహాయం కోసం జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నంబర్లను
0861-2331261 ఎ 79955 76699
సంప్రదించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివరించారు.

## నేడు పాఠశాలలు, జానియర్ కళాశాలలకు సెలవు
### కలెక్టర్ హిమాన్షు శుక్లా..



**నెల్లూరు, అక్టోబర్ 27:**
మొంథా తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మంగళవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకుసెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.


విశ్రాంత డిజిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని సత్కరించిన న్యాయవాది వెంకటరమణయ్య

## విశ్రాంత డిఐజీని సత్కరించిన వెంకటరమణయ్య

**నెల్లూరు, అక్టోబర్ 27:**
విశ్రాంత డిజిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించినట్లు తెలిపారు. నెల్లూరు జిల్లా పూర్వపు ఎస్పీ, రిటైర్డ్ విజిలెన్స్ డీఐజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి,రచించిన పుంజుతోక పుస్తకావిష్కరణ సభలో తాను ఆత్మీయంగా సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. స్థానిక టౌన్ హాల్లో జరిగినఈ కార్యక్రమానికి తాను పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. నేటి యువత సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు.పోలీసు శాఖకు వన్నె తెచ్చేలా ఆయన సేవలందించారని తెలిపారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి
### - బుచ్చి తహశీల్దార్ వెంకటేశ్వర్లు

**నెల్లూరు, అక్టోబర్ 27:**
బుచ్చిరెడ్డిపాళెం మండలంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు.పలుచోట్ల ముంపు ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు.మండల వ్యాప్తంగా 7 చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ప్రస్తుతం పెన్నా నదిలో సుమారు లక్ష క్యూసెక్కుల నీరు ప్రవాహం కొనసాగుతుందన్నారు.పెన్నా నదిలో కి ఇసుక కోసం, పశు వులు మేపడానికి కోసంఎవరు వెళ్లొద్దని తహశీల్దార్ తెలియజేశారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు

## జిల్లా రెవెన్యూ అధికారిగా విజయకుమార్ బాధ్యతల స్వీకరణ

**నెల్లూరు, అక్టోబర్ 27 :**
జిల్లా రెవెన్యూ అధికారిగా ఎన్ విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ ను కలెక్టరేట్ పరిపాలన అధికారి తుమ్మా విజయ్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.


డిఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్

# భారీ వర్షాలతో జాగ్రత్తగా ఉండాలి

**తహసీల్దార్ షేక్షావలి ..**

**రోళ్ల, అక్టోబర్ 27 :**
శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోళ్ళ మండలం లోని అన్ని శాఖల అధికారులకు ప్రధానంగా మెడికల్ పంచాయితీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖాదికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు అన్ని విభాగాల శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు ఎలాంటి సమస్యలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని రోళ్ళ తహాశీల్దారు షేక్షావలి ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు బాలింతలు గర్భవతులు ప్రజలు ఎవరే కానీ పాత ఇళ్ళల్లో ఉండకుండా ఊర్లల్లో ఉన్న బందువుల ఇంట్లో కానీ కమ్యూనిటీ హాల్ లో కానీ, ఉండాలీ, అలాగే పశువులు, గొర్రెలు, మేకలు తోలుకొని పొలాలకు వెళ్ళినవారు చెట్ల క్రింద ఉండకుండా చూసుకోవాలని కరెంటు స్థంభాలను ముట్టారాదని త్వరగా ఇంటికి చేరుకోవలని తహాశీల్దారు శ్రీ యస్ షేక్షావలి తెలిపారు.



# మక్బూల్ బాషాపై అనుచిత వ్యాఖ్యలు విచారకరం

**తనకల్లు వైకాపా కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి..**

**తనకల్లు, అక్టోబర్ 27:**
కదిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి మక్బూల్ బాషపై తలుపుల మండల మాజీ కన్వీనర్ ఫయాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తనకల్లు మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలుపుల మాజీ కన్వీనర్ అయిన ఫయాజ్ కదిరి ఇంచార్జ్ బిఎస్ మక్బూల్‌పై వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు పార్టీ గౌరవాన్ని దెబ్బతీస్తుందని నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బిఎస్ మక్బూల్ కోసం పనిచేసే కార్యకర్తలు నాయకులు ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కదిరి నియోజకవర్గం నుండి బిఎస్ మక్బూల్‌ని శాసనసభ్యులుగా చూస్తారని ఆయన అన్నార . ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు మళ్ళీ చేస్తే సహించేది లేదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు ఆలోచించి మాట్లాడితే బాగుంటుందన్నారు. ఇలాంటి వాఖ్యలు పార్టీని భ్రష్టు పట్టించాడమే కాక కార్యకర్తల మనోభావాలు దెబ్బతిని తారాస్థాయికి వెళ్లకుండా మనం హుందాగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండలం ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, కొండ మల్లికార్జున,ఎంపీటీసీ హిమాదర్ రెడ్డి,రమణ రెడ్డి,ఎంపీటీసీ రమణ, మాజీ సర్పంచ్ శంకర, అగ్రహారం చంద్ర మోహన రెడ్డి, చెరుకూరి గంగులప్ప,రెడ్డిపీర, అబ్దుల్ రసూల్,అమీర్, సుబ్రహ్మణ్యం,రమేష్ నాయక్, సూర్య నారాయణ,నరేంద్ర, బి స్ నిజాం,లక్ష్మీపతి, గౌస్ పీర్, తాహిర్, పోరెడ్డి హరినాథ్ రెడ్డి,అయూబ్, నాగమణి,ఫక్రుదిన్, సదుంగౌస్ పీర్, రామక్రిష్ణ, రమేష్,మొండెం రమణ రెడ్డి,బాబు రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు,చంద్ర,ప్రకాష్, సాబ్జాన్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తనకల్లు వైకాపా కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి



ఎమ్మెల్యేలు, ఎంపిలను సత్కరిస్తున్న నాయకులు.



కొల్లాపూరి మహాలక్ష్మి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..**

**రొళ్ల, అక్టోబర్ 27 :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని అయన అడుగుజాడల్లో నడవాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. తొలుతా 7.5 లక్షల వ్యయంతో బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్రంలోని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల ప్రసాద్ రావు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, నందిగామ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రైల్వే కోడూరు విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,పామూరు ఎమ్మెల్యే అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కుమార్ రాజా, శ్రీకాకుళం ఎమ్మెల్సీ గ్రీష్మ, పార్వతిపురం ఎమ్మెల్యే భువనేలా విజయ్ చంద్ర, పూతలపట్టు ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్,చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నలవల్ల విజయశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి శిలపాలకాన్ని ఆవిష్కరించారు.ఈసందర్బంగా పెద్ద ఎత్తున



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపిలు

ఏర్పాటు చేసిన పూలమాల దండాతో వారిని సన్మానించారు. అనంతరం కొల్లాపూరి మహాలక్ష్మి దేవాలయం లో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈసందర్బంగా ఆలయపు దొరవంశస్థులు రంగప్పరాజు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సీఐ రాజకుమార్,పి ఆర్ డి ఇ వెంకటేష్,కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,టిడిపి మండల కన్వీనర్ జి.కె ఈరన్న,సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు,ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ,జనసేన సమన్వయకర్త రంగస్వామి బిసి సెల్ మండల అధ్యక్షులు దాసప్పపాళ్యం నాగరాజు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ క్రిష్ణప్ప, యువనాయకులు యోగానంద్,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,యూనిట్ ఇంచార్జ్ లు హేమంత్ కుమార్,మీ సేవ వెంకటేష్ పంచాయితీ అధ్యక్షులు నాగేంద్ర,శ్రీనివాసులు టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు బ్యాడగేరి మూర్తి,వైస్ సర్పంచ్ ఎల్.కె పల్లి రాజు,డీలర్ లు ఉమేష్, నరసప్ప,నాయకులు మోహన్, లోకేష్,తదితరులు పాల్గొన్నారు. అగలి మండలం నుంచి జడ్పీటీసీ ఉమేష్, సింగిల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్, శివరాములు, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శివలింగప్ప, సౌకత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



బస్ షెల్టర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపిలు

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**నిర్వాహకుడు షబ్బీర్..**

**గుడిబండ, అక్టోబర్ 27:**
గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మద్దనకుంట గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు షబ్బీర్ దంపతులు తెలిపారు. ఈ మేరకు బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఈ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంటిలో శుక్లంఉన్నవారికి పరీక్షలు, ఆపరేషన్లు పేదవారికి పూర్తిగా ఉచిత ఆరోగ్య సేవ అమలు చేస్తామన్నారు. కంటి ఆపరేషన్లకు అర్హులైన వారిని అదే రోజు బెంగళూరుకు తీసుకువెళ్లి శంకర్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తారని వివరించారు.కంటి రోగ సమస్యలు ఉన్న వారు ఈ శిబిరంలో పాల్గొని ఆరోగ్య వైద్య సేవలు, శాస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చని ఈ అవకాశాన్ని మండల పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఎన్. ఎస్. ఎస విద్యార్థుల ప్రత్యేక శిబిరం

**ప్రిన్సిపాల్ ఏ. వీరభద్రయ్య..**

**అమరాపురం, అక్టోబర్ 27:**
హిందూపురం బాలాజీ ఇంటర్, డిగ్రీ కళాశాలలో ఎన్. ఎస్ .ఎస్. ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కిరికెర గ్రామపంచాయతీలో శ్రమదానం చేస్తారు. మొదటిరోజు పిచ్చి మొక్కలను ఏరివేసి. వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ , కిరి కెర గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యమ్మ, కార్యదర్శి టి. ఇబ్రహీం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరేష్, ఎస్. ఎస్. ఎస్. పి. ఓ. భాస్కర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ ఏ. వీరభద్రయ్య



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు

# చుక్కల భూముల రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వండి

**ఫ్రీ హెూల్డ్ భూములపై నిషేధం ఎత్తివేయాలి.. తహసిల్దార్‌కు వినతి పత్రం.. సిపిఐ, రైతు సంఘం నాయకులు ..**

**బత్తలపల్లి, అక్టోబర్ 27 :**
రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్య ( 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చబడిన పాత పట్టా భూములు ) తోపాటు ఫ్రీ హెూల్డ్ భూముల సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించి వాటి రిజిస్ట్రేషన్కు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ముసుగు మధు,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కమతం కాటమయ్య డిమాండ్ చేశారు. భూముల రిజిస్ట్రేషన్ సమస్యల గురించి సోమవారం రైతు సంఘం నాయకులు కాటమయ్య ఆధ్వర్యంలో రైతులతో కలసి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతన్నల సమస్యలపై స్పందించి, చుక్కల భూములు, అసైన్డ్ భూములకు ఫ్రీ హెూల్డ్ కల్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలుపెట్టినా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ విధానాన్ని తోసిపుచ్చడం దారుణమని సిపిఐ పార్టీ,రైతు సంఘం తీవ్రంగా మండిపడింది. జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా, రైతుల సమస్యలపై కనీసం స్పందించడం లేదు. గత ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయాన్ని 'ఎంక్వయిరీ' పేరుతో నిలిపివేసి, రైతుల సమస్యలను మరింత తీవ్రతరం చేసింది.రైతుల సమస్యలను రాజకీయం చేస్తున్నారనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది," అని విమర్శించారు. 1954కు ముందు పట్టాలు పొందిన అనేక పాత పట్టా భూములను గతంలో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి చుక్కల భూములుగా నమోదు చేయడం వల్ల అవి రిజిస్ట్రేషన్ కాకుండా పోయాయని కాటమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా అతివృష్టి, అనావృష్టితో నష్టపోయిన రైతులు, ఆర్థిక ఇబ్బందులు నడుమ తమ భూములను అమ్ముకోవడానికి



తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సిపిఐ, రైతు సంఘం నాయకులు

లేదా తనఖా పెట్టి దీర్ఘకాలిక రుణాలు పొందడానికి కూడా అవకాశం లేక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని తెలిపారు. అంతేకాకుండా, తమ పాత పట్టా భూములు రిజిస్ట్రేషన్ కావాలంటే ఎన్ఓసి కోసం రెవెన్యూ అధికారులు వేలకు వేల రూపాయలు వసూలు చేయడమే కాక, అది కూడా సకాలంలో రావడం లేదని పేర్కొంటూ, ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా రైతుల గోడును వినలేని పాలన కొనసాగుతోంది," అని కాటమయ్య మండిపడ్డారు. తక్షణమే 22ఏ నిషేధిత జాబితాలో చేర్చబడిన పాత పట్టా భూములను రిజిస్టర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఫ్రీ హెూల్డ్ భూములపై విధించిన నిషేధాన్ని కూడా ఎత్తివేసి రిజిస్ట్రేషన్లు వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, జిల్లాలోని రైతన్నలతో కలిసి సిపిఐ పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో త్వరలోనే పెద్ద ఎత్తున నిరంతర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమతం కాటమయ్య తోపాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, సహాయ కార్యదర్శి ఓబులేష్ సన్న పెద్దన్న నాగభూషణ పాల్గొన్నారు

# రత్నగిరి ఉన్నత పాఠశాల పరిశీలన

**విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు వడ్డించండి.. తహసిల్దార్ షేక్షావలి.. ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి ..**

**రొళ్ల, అక్టోబర్ 27 :**
మండల పరిధిలోని రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం తహసిల్దార్ షేక్షావలి ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి పరిశీలించారు. తొలుత వంటగదికి వెళ్లి మధ్యాహ్న భోజనం వండిస్తున్న తీరును పరిశీలించారు. సాంబార్లో కందిపప్పు తక్కువ వేశారని సరిపడా కందిపప్పును వాడలన్నారు. వర్షం వస్తే వంటగది తడుస్తుందని మరమత్తులో చేయించడానికి చర్యలు తీసుకోవాలని ఏజెన్సీలు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వంటగది పైకప్పును పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయుల కొరత పై ఆరా తీయగా హింది ఉపాధ్యాయులు మాత్రమే లేరని ప్రధానోపాధ్యాయులు రవీంద్రమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్రమూర్తి గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, శివన్నలు ఆదర్శవంతంగా నీతి నిజాయితీతో పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గిరియప్ప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న తహసిల్దార్ షేక్షావలి





వంటగదిని పరిశీలిస్తున్న తహసిల్దార్ షేక్షావలి ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి
వంటావార్పు ను పరిశీలిస్తున్న తహసిల్దార్ షేక్షావలి ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి

# అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న వైకాపా నాయకులు

**రొళ్ల, అక్టోబర్ 27 :**
మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ లో వైకాపా నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప జడ్పిటిసి సభ్యులు బి.అనంతరాజు,వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి నియోజకవర్గ జేసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర,జడ్పిటిసి భూతరాజు, న్యాయవాది అశ్వత్ నారాయణ ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అలుపనపల్లి శ్రీనివాస్ వైకాపా నాయుకులు రంగప్పరాజు,సర్పంచ్ చిన్నరంగప్ప,ఎంపిటిసి జగదీష్ వైస్ సర్పంచ్ దొమ్మరహట్టి రవికుమార్,తదితర నాయుకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. భారత రాజ్యాంగం కులాల మతాల ప్రాంతాలకతీతంగా సమాన హక్కుల్ని కల్పించినటువంటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.



విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు



గంగా జలాలతో ఆలయానికి చేరుకున్న మహిళలు

## కళాశాలతో మహిళల ఊరేగింపు..

**అమరాపురం, అక్టోబర్ 27:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో వెలసిన శ్రీ మారమ్మ దేవి దేవస్థానం శిథిలావస్థలో ఉన్నందున కొత్తగా దేవస్థానం నిర్మించుకున్నారు. దేవస్థానంలో పురాతన విగ్రహం లేనందున కొత్తగా మారి కాంభాదేవి విగ్రహం చేయించి నూతన దేవస్థానంలో దేవి విగ్రహమును ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలయ ప్రవేశం చేశారు. నిడగల్లు కొండపై వెలిసిన మారెమ్మ దేవి ఆలయము వద్ద శ్రీరామ్ ధోని నుంచి గంగా జలాన్ని మేళ నేల తాళాలతో నిడుగల్లు మారెమ్మ దేవి దేవాలయంలో పూజలు నిర్వహించి వీరాపురం గ్రామానికి తీసుకొని. ఊరి చివరన ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము చేరుకున్నారు. ఊరేగింపుగా గంగా జలాన్ని మహిళలు కలశాలతో తీసుకొని శ్రీ మారికాంబ దేవి ఆలయాన్ని చేరుకున్నారు. శ్రీ మారికాంబ దేవి ఆలయంలో

# వైభవంగా శ్రీ మారికాంబ దేవికి గంగ పూజ

అర్చకులు కళాశాలకు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 28న మంగళవారం శ్రీ మారికాంబ దేవి విగ్రహ ప్రతిష్టాపన గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామస్తులు కోరారు.





కళాశాలకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు





మహిళలు కళాశాలతో ఊరేగింపు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### బిజెపి నాయకుల వినతి

**గుత్తి, అక్టోబర్ 27:**
గుత్తి మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ గుత్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా గుత్తి మున్సిపాలిటీ మరియు మండలంలోని సమస్యలను మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకి మరియు గుత్తి తహసిల్దార్ పుణ్యవతి కి విన్నవించారు. ఈ కార్యక్రమంపట్టణ అధ్యక్షులు బీసీ వెంకప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్ అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు మండలాధ్యక్షులు పి చంద్రశేఖర్ గారు చేనేత సెల్ జిల్లామాజీ కన్వీనర్ మనోహర్ సీనియర్ మైనార్టీ నాయకులు వల్లి భాషా మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణ మహిళా మోర్చా హేమలత మండల ప్రధాన కార్యదర్శి రాముడు మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి నూరు హసన్ భాష తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


తహసీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు


మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు


మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

# మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

**గుత్తి, అక్టోబర్ 27:**
మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ గుత్తి పట్టణంలో వివిధ వార్డులలో అనేక ప్రాంతాలలో ప్రజలు నీటి సమస్యతో బాధపడుతున్నారని వెంటనే మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని అదేవిధంగా వాతావరణ దృశ్య అకాల వర్షాలు దృశ్యా అన్ని వార్డులలో అన్ని కాలనీలో శానిటైజేషన్ చేసి తగిన పిచికారి చేసి ప్రజలను సీజనల్ వ్యాధుల నుంచి భారీ నుంచి కాపాడాలని అదేవిధంగా అన్ని రహదారుల్లో రోడ్లలో పడిన గుంతలను పూడ్చివేసి ప్రజలు ప్రమాదాల గురికాకుండా చూడాలని గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాకు సమర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మహిళ మండల కార్యదర్శి రేణుక, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ మరియు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు కార్యకర్తలు

# అదనపు వైద్యులను నియమించాలని ధర్నా

**గుత్తి, అక్టోబర్ 27:**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో అదనపు వైద్యులను నియమించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రభుత్వాసుపత్రి ముందు సిపిఎం నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ ఈరోజు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుత్తి ప్రభుత్వాసుపత్రిలో సరైన వైద్య సిబ్బందితో పాటు వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా గుత్తి మండలా ఆధర్వం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే నిరుపేద ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా వైద్యం కోసం వచ్చిన రోగులకు ఎమర్జెన్సీ బాధితులకు ఎక్కువగా గుర్తింపు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది అనంతపురం కర్నూల్ కు పంపడం వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది, ముఖ్యంగా చుట్టుపక్కల గ్రామాల్లోని గర్భవతులు అయితే నేమి పట్టణంలోని గర్భవతులు అందరూ వైద్యం కోసం గుత్తి పట్టణ ప్రభుత్వాసుపత్రికి వచ్చినప్పుడు వైద్య సిబ్బంది సరైన సదుపాయాన్ని కల్పించకుండా అనంతపురం గాని కర్నూల్ గాని రిఫర్ చేయడం జరుగుతోంది దాని వలన వాళ్ళు అందుకు కావలసిన ఖర్చు పెట్టుకోలేక ఏ ఆర్ఎంపీ డాక్టర్ దగ్గర డెలివరీ చేయించుకోవడం జరుగుతుంది దానివల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి సమస్యలన్నిటిని దృష్టిలో పెట్టుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా చేసి పైనున్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ తరపున వినతి పత్రం ను గుత్తి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి మండల సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి నిర్మల, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ కుమార్,మహిళా మండల కార్యదర్శి రేణుక, సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు


ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు కార్యకర్తలు


గుండ్లపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి నది

# ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి, హగరి

### నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రమాద హెచ్చరిక బోర్డులో ఏర్పాటు.. తహసిల్దార్ అనిల్ కుమార్..

**బెళుగుప్ప, అక్టోబర్ 27:**
కర్ణాటక రాష్ట్రంతో పాటు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు గుమ్మగట్ట మండలంలోని భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ (బీటీపీ ) పూర్తిస్థాయిలో వరదనీరు రావడంతో ఆదివారం మూడు గేట్ల ద్వారా నీటిని క్రింది స్థాయి వేదవతి నదికి వదిలారు. దీంతో బెళుగుప్ప మండలంలో గుండ్లపల్లి వద్ద వేదవతి హగరీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. గత మూడు రోజులగా కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ అనిల్ కుమార్ కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని హగిరి నది పరివాహక గ్రామాల ప్రజలను జాగ్రత్తగా ఉండాలంటూ అప్రమత్తం చేస్తున్నారు.బెళుగుప్ప మండలంలోని నరసాపురం, రమినేపల్లి,గుండ్లపల్లి, శ్రీరాంగాపురం, బూదివర్తి గ్రామాల ప్రజలు నదీ పరివాహక ప్రాంతంలోకి ఎవరు వెళ్లారాదని, పశువులను కూడా వెళ్ళనివ్వకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడం వలన గుండ్లపల్లి సమీపంలోని పాత బ్రిడ్జి పై రాకపోకలు జరగకుండా రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. బీటీపీకి వరద నీరు ఉదృతమైతే మరో రెండు గేట్లు ఎత్తే అవకాశం ఉండడంతో నీరు మరింత ఉధృతంగా వేదవతి నదికి వచ్చే అవకాశం ఉండడం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ అనిల్ కుమార్ హెచ్చరించారు. ముఖ్యంగా యువకులు సెల్ ఫోన్ల ద్వారా సెల్ఫీలకు వెళ్ళరాదన్నారు. ఎవరైనా అధికారుల హెచ్చరికలను ఖాతాలు చేస్తూ వెళితే ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అనిల్ కుమార్ ప్రజలను హెచ్చరించారు.


తహసీల్దార్ అనిల్ కుమార్



గుండ్లపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి నది
పాత వేదవతి నది బ్రిడ్జ్ పై వాహన రాకపోకలు వెళ్లరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

# విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు

### డివిజనల్ స్థాయిలో పాల్గొననున్న విద్యార్థులు.. ఎంఈఓ-2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్..

**బెళుగుప్ప, అక్టోబర్ 27:**
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రమైన బెళుగుప్ప మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల స్థాయిలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఎంఈఓ 2 హరికృష్ణ, వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఉపాధ్యాయులు శివశంకర్, షాషావలి, కే.నాగరాజు, బి. నాగరాజు న్యాయ నిర్ణయాలుగా వ్యవహరించారు. మండల స్థాయి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులలో మొదటి స్థానంలో కాలువపల్లి హైస్కూల్ విద్యార్థిని హెచ్. లహరి, రెండవ స్థానంలో బెళుగుప్ప హై స్కూల్ విద్యార్థిని వై.ఉషశ్రీ, మూడవ స్థానంలో జి.ఉమాదేవి గెలుపొందారు. వకృత్వ పోటీలలో మొదటి స్థానంలో నరసాపురం హై స్కూల్ విద్యార్థిని పీ.స్వాతి, రెండవ స్థానంలో కాలువపల్లి హైస్కూల్ విద్యార్థులు లక్ష్మీ ప్రసన్న, మూడో స్థానంలో బెళుగుప్ప హై స్కూల్ విద్యార్థిని ఎస్.ధనలక్ష్మి, క్విజ్ పోటీలలో కాలువపల్లి హైస్కూల్ విద్యార్థిని హెచ్. లహరి, రెండవ స్థానంలో నరసాపురం హై స్కూల్ విద్యార్థిని పి.స్వాతి, మూడవ స్థానంలో బెళుగుప్ప హైస్కూల్ విద్యార్థిని వై.ఉషశ్రీ గెలుపొందారు. ఈనెల 30వ తేదీన డివిజనల్ స్థాయిలో నిర్వహించే పోటీలలో గెలుపొందిన విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 హరికృష్ణ, హెచ్ఎం, వెంకటప్రసాద్, వివిధ పాఠశాల వచ్చిందన్న విద్యార్థులు, సీఆర్పీలు సిబ్బంది పాల్గొన్నారు..


మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను పరిశీలిస్తున్న ఎంఈఓ 2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్


మండల స్థాయి వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలను పరిశీలిస్తున్న ఎంఈఓ 2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### పోలీసు విధులు, రికార్డుల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన యస్ఐ శివ..

**బెళుగుప్ప, అక్టోబర్ 27:**
ప్రజారక్షణలో ముఖ్యమైన బాధ్యత వహిస్తున్న పోలీసుల విధులు, పోలీస్ స్టేషన్ లో రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై యస్ఐ శివ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రమైన బెళు గుప్ప పోలీస్ స్టేషన్‌లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ను విద్యార్థులు సందర్శించి ( ఓపెన్ హౌస్) వి నిర్వహణ సీసీ కెమెరాలు,సెట్ డైల్ 100, లాకప్‌లను పరిశీలించారు. అనంతరం యస్ఐ శివ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రజారక్షణలో పోలీసులు ఏ విధంగా విధులు నిర్వహిస్తారు, వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను ఏ విధంగా భద్రపరుస్తారు, సీసీ కెమెరాల నిర్వహణ, సెట్, డయల్ 100, లతో పాటు, వివిధ రకాల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా నేటి సమాజంలో పోలీసులంటే భయం లేకుండా ఫ్రెండ్లీ పోలీసుగా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ శివ, ట్రైనీ యస్ఐ మహేష్,ఏఎస్ఐ రాందాసు, హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్ నాయక్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యస్ఐ శివ, ట్రైనీ ఎస్సై మహేష్..


బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యస్ఐ శివ, ట్రైనీ ఎస్సై మహేష్

# ప్రభుత్వ బంజరు భూమిని పరిరక్షించండి

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం..

### ఎంఆర్పిఎస్.పుల్లయ్య ..

**యాడికి, అక్టోబర్ 27 :**
యాడికి మండల ం వేములపాడు గ్రామం సర్వేనెంబర్ 158లో ఉన్న 9 ఎకరాల 11 సెంట్లు బంజరు భూమిని పరిరక్షించాలంటూ సోమవారం అనంతపురం కలెక్టర్ కార్యాలయము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెండేకల్లు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు పుల్లయ్య ఫిర్యాదు చేశారు. వేములపాడు గ్రామం సర్వేనెంబర్ 158 నందు ఉన్న ప్రభుత్వ బంజరు భూమిని కొందరు అక్రమ దారులు రిజిస్టర్ చేయించుకున్నట్లు , దాదాపు 2 కోట్లు విలువైన ఈ బంజరు భూమిని కబ్జాదారుల నుండి పరిరక్షించి. నిరుపేదలు , ఇంటి స్థలాలు లేని వారికి సద్వినియోగము అయ్యేలా తగు చర్యలు తీసుకోవాల్సినదిగా ఉన్నతాధికారులకు పుల్లయ్య ఫిర్యాదు చేశారు. 2013 వ సంవత్సరం నుండి ఈ భూమిని పరిరక్షించాలంటూ పుల్లయ్య తమ సంఘం సభ్యులచే ప్రజల చేత పలు పోరాటాలు సాగిస్తున్నట్లు అందుకు సంబంధించిన వివిధ రికార్డులను. అక్రమ దారుల వివరాలను స్థానికంగా సహకరిస్తున్న రెవెన్యూ అధికారుల గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు పుల్లయ్య పేర్కొన్నారు.



# రెడ్డప్ప రెడ్డి మృతికి “అనంత” సంతాపం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 27 :**
ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం పరాకువాండ్లపల్లెలో సోమవారం రెడ్డప్ప రెడ్డి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి పరాకువాండ్లపల్లెకు చేరుకుని దేశాయి రెడ్డప్ప రెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పించారు. అనంతతో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తార్ చాంద్ బాషా, కదిరి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న దేశాయి రెడ్డప్ప రెడ్డి జెడ్పీ చైర్మన్‌గాను, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గానూ విశేష సేవలు అందించారని అనంత వెంకట రామిరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధితో పాటు వెనుకబడిన కదిరి ప్రాంతంపై చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. రైతాంగం సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండేవారని అన్నారు. నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, తమ కుటుంబానికి ఆత్మీయులని పేర్కొన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులకు దేశాయి రెడ్డప్ప రెడ్డి మార్గదర్శకులుగా నిలిచారని తెలిపారు.

# గుడిసెలు వేసుకున్నవారికి ఇంటి పట్టాలు ఇవ్వాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి యం.వేమయ్య యాదవ్

**కదిరి, అక్టోబర్ 27 :**
సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ కదిరి కార్యాలయంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమా యాదవ్ మాట్లాడుతూ కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 83-1,83-4 సర్వే నంబర్ గల భూమిలో దాదాపుగా మూడు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. అనేకసార్లు ధర్నా కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తులు అందజేసినప్పటికీ రెవెన్యూ అధికారులు నిమ్మకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తప్ప ఇంతవరకు పరిష్కారం చూపలేదు. గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మరియు ఉచిత ఇసుక, ఇనుమను అందజేయాలన్నారు.
తలుపుల మండలం టీ. రెడ్డివారిపల్లిలో సర్వే నెంబర్ 1177, సర్వే నెంబర్లో 216 సెంట్లు 1173-1,సర్వే నెంబర్లో 1.67 సెంట్లు 1179, సర్వే నెంబర్లో 22 సెంట్లు 1178, సర్వే నెంబర్లో 52 సెంట్లు 1185 సర్వే నెంబర్లో 67 సెంట్ల భూమిని ప్రయివేటు వ్యక్తుల అధీనంలో ఉంది దానిని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి అని కోరారు. ఓడిసి మండల పరిధిలోని ఇనుగులూరు పంచాయతీలో సర్వే నెంబర్ 380-2 లో ప్రభుత్వ భూములు ఐదు సంవత్సరాలుగా గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారికి పట్టాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. తనకల్లు మండల పరిధిలోని బొంతల పల్లి గ్రామ పంచాయతీలో సర్వే నెంబర్ 183-ఏ లో ఇల్లు కట్టుకొని అక్కడే నివాసం ఉంటున్నారన్నారు.

# కార్తీక మాస పూజల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం రూరల్, అక్టోబర్ 27 :**
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కార్తీక మాస పూజల్లో పాల్గొన్నారు. మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు ఘనంగా జరిగాయి. మొదటి సోమవారం సందర్భంగా ఆలయంలో పెద్ద ఎత్తున దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆకాశదీపాన్ని వెలిగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాస పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆ నీలకంఠుడి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు.

### కండలేరుకు వరద నేపథ్యంలో
# స్పిల్‌వే దిగువన యుద్ధప్రాతిపదికన పనులు

**శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..**

**నెల్లూరు, అక్టోబర్ 27:**
మొంథా తుఫాన్ నేపథ్యంలో కండలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరుగుతుందని అప్రమత్త మయ్యామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం పులికల్లు పంచాయతీ పర్వతాపురం వద్ద వాగులో పూడికతీత పనులను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జలాశయం ఇప్పటికే నిండు కుండలా ఉందన్నారు. వర్షాలతో జలాశయంలోకి వరద ప్రవాహం పెరిగితే స్పిల్ వే గేట్లు తెరవాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.గేట్లు తెరిస్తే ప్రవాహం పర్వతాపురం, పులికల్లు, అంకుపల్లి, వావింటపర్తి మీదుగా వెళ్లి కండలేరు వాగులో కలుస్తాయన్నారు.తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రెండు రోజుల కిందటే కండలేరు స్పిల్ వేను పరిశీలించినట్లు చెప్పారు.ఇక్కడి పరిస్థితిని కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వివరించామన్నారు.కలెక్టర్ అప్రమత్తమై ఆరు ప్రొక్లెయిన్లు పెట్టి వరద నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టారని తెలిపారు.ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా వాగుల్లో పూడికతీస్తున్నారన్నారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ సమస్యలను ఎవరూపట్టించుకోలేదన్నారు. ఇరిగేషన్ శాఖను మూతవేసి ప్రజాప్రయోజనాలను విస్మరించారని విమర్శించారు.50 వేల క్యూసెక్కులు నీటిని దిగువకు వదిలితే గ్రామాలకు ముప్పు ప్రమాదం పొంచివుందన్నారు.స్పిల్ వే దగ్గర నుంచి కండలేరు వాగు వరకు ప్రవాహం సాఫీగా సాగేందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.95 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని తెలిపారు.నిధులు మంజూరైతే వాగులను వెడల్పు చేయడంతో పాటు అవసరమైన స్ట్రక్చర్స్ నిర్మాణాలు చేపడతారని చెప్పారు.వైసీపీ


పర్వతాపురం వద్ద వాగులో పనులను పరిశీలించిన సోమిరెడ్డి


ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఈ పనులను కూటమి ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రజల ప్రాణాలతో ముడిపడిన అంశాన్ని కూడా వైసీపీ హయాంలో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఇప్పుడు అధికారులను ఎక్కడిక్కడ అప్రమత్తంచేస్తున్నామన్నారు.తుఫాన్ నేపథ్యంలో అధికారులతో పాటు పార్టీ నాయకులు, కేడర్ ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగానూ సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని అలెర్ట్ చేస్తున్నారని తెలిపారు.ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పర్యవేక్షణ కోసం నియమించారని చెప్పారు.ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో తాను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నివాసంలో ఫంక్షన్ ఉన్నా వెళ్లకుండా నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని తెలిపారు.

# కార్యకర్తలు, ప్రజలకు అండగా ఎమ్మెల్యే కాకర్ల

**మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మార్నేని రామకృష్ణ..**




**ఉదయగిరి(వరికుంటపాడు,) అక్టోబర్ 27**
ప్రజా సేవకులు, విద్యావంతులు శాసనసభ్యులు కాకర్ల సురేష్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్క పేదవాడికి భరోసాగా నిలుస్తూ ఆర్థికంగా సహాయం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులో నింపుతున్నారని మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి, యువ నాయకులు మారినేని రామకృష్ణ అన్నారు. ఇటు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అభాగ్యులకు, అనారోగ్య బాధితులకు ఆపదలో ఉన్న బాధితులకు తానున్నాను అంటూ ఆర్థిక భరోసా అందిస్తూ పేదవాని జీవితాల్లో వెలుగులో నింపుతున్నటువంటి మనసున్న మారాజు శాసనసభ్యులు కాకర్ల సురేష్ అని కొనియాడారు. అంతేకాకుండా నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికై అనాధికాలంలోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గం అన్ని రంగాలలో తీర్చిదిద్దుతానికి తనదైన శైలిలో అడుగులు వేస్తూ నియోజకవర్గ రూపు రేఖలు మార్చేందుకు అలుపెరుగని పోరాటం చేస్తూ నిత్యం నియోజకవర్గ సమస్యలు అటు శాసనసభలోను ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మానవ వనరుల మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ సహాయ సహకారాలతో నియోజకవర్గంలో అభివృద్ధికి నాంది పలుకుతూ ఉదయగిరి డిగ్రీ కాలేజ్ కు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం, ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం, వింజమూరు ప్రభుత్వ వైద్యశాలకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం, నూతన రహదారులు నిర్మించడం, గత ఐదేళ్లలో రహదారులు గుంతల మయం అవ్వడంతో నియోజకవర్గంలో గుంతలు లేనటువంటి రహదారులు నిర్మించడం, వరికుంటపాడు మండలంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్నట కాకొల్లవారిపల్లి గ్రామానికి కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేసి రహదారి నిర్మించడం, అనేక గ్రామాల్లో వాటర్ ప్లాంట్ లో ఏర్పాటు చేయడం, పల్లె పండగ ద్వారా గ్రామాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాలనీలో నూతన సిమెంట్ రోడ్లు మంజూరు చేయడం, నూతన బిఎస్ఎన్ఎల్ టవర్లో నియోజకవర్గంలో అత్యధికంగా మంజూరు చేయడం, ముఖ్యంగా మా తూర్పురొంపిదొడ్ల గ్రామంలో పాడి రైతులకు అండగా నిలుస్తూ నూతన పశువైద్యశాల ఏర్పాటుకు కృషి చేయడం, పల్లె పండుగ ద్వారా ఏడాదిన్నర కాలంలోనే దాదాపుగా 30 లక్షల నూతన సిమెంట్ రోడ్లు మంజూరు చేయడం, నియోజకవర్గంలోని ప్రజలకు అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయడం వంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళు తున్నటువంటి నాయకులు,శాసనసభ్యులు కాకర్ల సురేష్ అని అన్నారు.
వింజమూరు మండలంలోని గొల్లవారి పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త గోళ్ళ రమేష్ దురదృష్టవశాత్తు జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులు మరణించడంతో శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారి తల్లిదండ్రులకు అండగా నిలిచి తన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా గోళ్ళ రమేష్ తల్లిదండ్రులకు అండగా నిలిచి ధైర్యం చెప్పి ఓదార్చి నా కొడుకుల అండగా నిలిచి అంత్యక్రియలకు అవసరమైనటువంటి అన్ని ఏర్పాట్లు తన సొంత నిధులతో వెచ్చించి గ్రామంలోను నియోజకవర్గంలోనూ ప్రజల మన్నలు పొందుతున్నటువంటి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అని కొనియాడారు. వారి కుటుంబానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం తోపాటు కార్యకర్త కుటుంబానికి తనని గెలిపించినటువంటి కార్యకర్త తల్లిదండ్రులను ఆదుకున్నటువంటి మనసున్న నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని అన్నారు. అంతేకాకుండా కలిగిరి మండలంలోని దోబగుంట ఎస్సీ కాలనీకి చెందిన మేఘన రోడ్డు ప్రమాదంలో గాయపడితే యుద్ధ ప్రాతిపదికన మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తరలించి దగ్గరుండి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందించడం అలాగే ప్రస్తుతం వైద్య చికిత్స కోసం ఆమె పోషణ కోసం నెలకు 5000 రూపాయలు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించటం వంటి అనేక కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్ర వేస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా ప్రతి కార్యకర్త సమస్య అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తూ కార్యకర్తల మన్నలు పొందుతూ పార్టీని బలోపేతం చేస్తూ అడుగులు వేస్తున్నటువంటి నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులో నింపాలని ఆశయంతో అడుగులు వేస్తున్నటువంటి నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని తెలిపారు.



# తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ విభాగం అప్రమత్తం

**చీఫ్ జనరల్ మేనజర్ జె.రమణా దేవి..**

**నెల్లూరు, అక్టోబర్ 27:**
మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో, ప్రజల భద్రత కోసం మరియు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపునకు దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ నెల్లూరు జిల్లాకు జె. రమణా దేవి సిజిఎంని ఇంచార్జ్ ఆఫీసర్‌గానియమించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే రమణా దేవి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, నెల్లూరును సందర్శించారు. అక్కడ సూపరింటెండెంట్ సిబ్బందితో సమావేశమై, తుఫాన్ సమయంలో ఆసుపత్రికి నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపునకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా,వెంటనే జనరేటర్ విద్యుత్‌ను వినియోగించేందుకు హాస్పిటల్‌లోని జనరేటర్ల స్థితిని పరిశీలించారు.అవి సక్రమంగా పనిచేయేలా ఉంచుకోవాలని, డీజిల్ సరిపడా నిల్వ ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు.తర్వాత ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాని మర్యాద పూర్వకంగా కలిసి, తుఫాన్ నేపథ్యంలో చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు,బి ఎస్ ఎన్ ఎల్, జియో ఎయిర్టెల్, వంటి టెలికమ్యునికేషన్ టవర్స్‌కు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించమని అన్ని విభాగాధిపతులకు తక్షణమే సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్ కూడ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని తెలియచేశారు.తదుపరి ఆమె కోడూరు మైపాడు వంటి సముద్రతీర ప్రాంతాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు.జిల్లా విద్యుత్ అధికారులతో సమావేశమై, తుఫాన్ సమయంలో ఎదురయ్యే విపత్తులను ఎదుర్కోవడానికి పూర్తిగాసిద్ధంగాఉందనితెలియ జేశారు.జిల్లాలో ఇప్పటికే పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్లు, డ్రిల్లింగ్ మిషన్లు, జనరేటర్లు వంటి అవసరమైన సామగ్రి అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ప్రతి డివిజన్‌లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసినట్లు, అలాగే ప్రధాన కంట్రోల్ రూమ్‌ను విద్యుత్ భవన్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రిల్లింగ్ మిషన్లు, జనరేటర్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు విద్యుత్ సరఫరా త్వరగా పునరుద్ధరించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రమణా దేవి పేర్కొన్నారు. తీరప్రాంత విద్యుత్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఏదయినా విపత్కర పరిస్థితి తలెత్తితే వెంటనే విద్యుత్ ను పునరుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ బి.జగదీష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, నెల్లూరు రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి, కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరందామయ్య,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రి సూపరింటెండెంట్, సిబ్బందితో సమావేశమై మాట్లాడుతున్న జే రమణా దేవి

# భక్తుల కొంగుబంగారం విశ్వనాథ స్వామి ఆలయం

**ఎరుగుతున్న భక్తుల రద్దీ.. పూజారి శీను..**

**నెల్లూరు,అక్టోబర్ 27:**
భక్తుల కొంగుబంగారంగా మండల కేంద్రమైన మనుబోలు బీసీ కాలనీలో వెలిసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి ఆలయం లో భక్తుల కొంగుబంగారంగా మారింది.రోజురోజుకు ఆలయంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. ఆలయ విశిష్టతను పూజారి శీను వివరించారు. మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న విశ్వనాథ స్వామి వారి యొక్క దేవస్థానంలో విశ్వనాథ స్వామి వారి యొక్క దేవస్థానం శైవ క్షేత్రంగా గా మంచి పేరు తీసుకురావడం మనందరి అదృష్టం. పూజారి శీను స్వామి వారి సేవలో అభినందనీయం పూర్వ జన్మ సుకృత ఫలంతో సేవలు చేస్తున్నారు. ఈ చరాచర సృష్టిని అందులోని జీవరాసులను సృష్టించినవాడు. ఆ మహాదేవుడు ఆయన తలుచుకుంటే చీమని రాణిని చేయగలడు మనిషిని దేవునిగా మార్చగలడు మనసుపెట్టి ఆయనను ఏ జీవి అయినా భక్తితో పిలిస్తే తప్పక కరుణిస్తాడు. ఆ కరుణాసముద్రుడు ఇది మనం శ్రీకాళహస్తి నందు చూడవచ్చు. ఇక్కడ మహాదేవుడు ఒకేసారి భక్తితో ప్రార్థించు మూడు మూగజీవాలైన ఏనుగు, పాము, సాలీడు కు మోక్షం కల్పించారు. ఇప్పటి తరంవారు ఇలాంటివన్నీ పుక్కిట పురాణాలు అని కొట్టి పడేస్తున్నారు. అటువంటి వారి ప్రశ్నలకు బదులుగా నాస్తికులకు సమాధానంగా సాక్షాత్తు శ్రీకాళహస్తిలో ఉన్న ఆ సర్పము స్వామి వారిని ఎలా అర్చించిందో అచ్చు అలానే నెల్లూరు జిల్లాలో మనుబోలు మండలంలో చెర్లోపల్లి గేటు వద్ద వెలసిన శ్రీ విశ్వనాథ స్వామి ఆలయంలో రెండు దేవతా సర్పములు అనునిత్యం స్వామివారిని అర్చించి, ఆయనను చుట్టుకుని ఆయనకు గొడుగై నిలిచి ఆయన


మనుబోలు బీసీ కాలనీలో వెలసిప శ్రీ విశ్వనాథ స్వామి ఆలయం

కరుణాకటాక్ష వీక్షణంబులకై ఎదురుచూస్తున్నాయి. సర్పాలు ఆ స్వామి పై పెంచుకున్న భక్తిని చూస్తే ఈ సర్పాలు క్రితం జన్మలో మహాశివ భక్తులై ఉంటారు అనిపిస్తుంది. పూర్వజన్మ జ్ఞాపకాలతోటి స్వామివారిని విడువక పూజిస్తున్నారు అనే అనుమానం రాకపోదు అవి ఎంతటి మహిమాన్వితమైన సర్పాలు అంటే అవి పుట్ట నుంచి బయటికి వచ్చిన తర్వాత నేరుగా ఆలయంలో ఉన్న నీటి కొళాయి వద్దకు వెళ్లి పవిత్రంగా స్థానం ఆచరించిన తర్వాత మాత్రమే ఆ రెండు దేవతా సర్పములు ఆ పరమేశ్వరుని కంఠ హారంగా మారి ఆయన మెడను చుట్టుకుంటాయి. ఈ ఒక్క ఉదాహరణ చాలదా అవి దేవతాసర్పములు అని చెప్పేందుకు.సాధారణంగా సర్ప జాతికి చెందిన ఏ సర్పమైనా మనుషుల అలికిడి వింటేనే బెదురుతో పారిపోతాయి అలాంటిది ఇక్కడ శంఖారావాల మధ్య హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశ్శివాయ అనే నామములను భక్తులు ఎంత పెద్దగా అరిచి కీర్తించినా కూడా ఆ సర్పములు ఇసుమంతైన భయపడకుండా వాటి పూజని పూర్తి చేసుకున్న తర్వాత మాత్రమే తిరిగి పుట్టలోకి వెళతాయి. ఈ ఆలయంలోని పుట్ట చెట్టు తిరగడం ద్వారా నీకు ఎటువంటి గ్రహదోష పీడలు ఉన్నా కూడా తప్పక తొలగిపోతాయి. మరియు సంతానం లేకపోవడం మనశ్శాంతి లోపించడం వంటి సమస్యలతో బాధపడే వారికి ఈ ఆలయ ప్రదక్షిణ ఒక పెద్ద పరిష్కారం. అసలు ఒక మాటలో చెప్పాలి అంటే ఈ ఆలయ దర్శనం చేత మీరు చేసిన సర్వ పాపములు పటా పంచలు అయిపోతాయి. ఇది చూసేందుకు చిన్న ఆలయమే కానీ భక్తుల మొరవిని వారి కోరికలు తీర్చడంలో ఇది సాక్షాత్తు కైలాసమే. ఇక్కడ స్వామివారికి చేయు అభిషేకం.అలంకరణ సాక్షాత్తుగా ఆ కైలాసంలో కూడా జరగవు ఏమో అన్నట్లుగా ఆ స్వామి వారు స్వయంగా ఇక్కడే వచ్చి కూర్చుని అభిషేకం చేయించుకుని తను ఆరోజు ఇష్టపడిన అలంకరణ చేయించుకుంటున్నట్లుగా ఉంటుంది. ఇక్కడి స్వామి వారిని చూస్తే ఇక్కడ అలంకరణ అనంతరం స్వామివారిని ఆ ధూపపు వెలుగులలో దర్శించడం ఒక మహా అనుభూతి, ఈ భూమిపై జన్మించిన ప్రతి ఒక్కరూ దర్శించవలసిన శివాలయాలలో ఈ ఆలయం కూడా అతి ముఖ్యమైనది. ఈ ఆలయం అంత విశిష్టమైనది కనుక ప్రభుత్వం తరఫున శివరాత్రి నాడు ఇక్కడ జరుగు ఏకాంత సేవ రోజున పట్టు వస్త్రాలను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్వయంగా వచ్చి స్వామివారికి సమర్పిస్తారు. ఇక్కడ జరుగు ఈ ఏకాంత సేవ అత్యంత విశిష్టమైనది ఈ సేవను తిలకించేందుకు చుట్టుపక్కల మండలాలు జిల్లాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఆరోజు ఈ ఆలయం వద్ద హాజరై ఈ ప్రదేశం జనసంద్రంలా మారుతుంది.

# నిలకడగా వంశధారలో వరద ప్రవాహం

**హిరమండలం , అక్టోబర్ 27:**
అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు సోమవారం వంశధార నదీ లో నీటి ప్రవాహం నిలకడగా ఉంది.ఒరిస్సా క్యాచ్ మెంట్ ఏరియాలో కురిస్తున్న వర్షాలకు హిరమండలం సమీపంలోని గొట్టా బ్యారేజి లోకి నీరు చేరుతుండడం బ్యారేజి 15 గేట్లు 20 సెంటీమీటర్లు ఎత్తి నదీ దిగువ భాగానికి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజి కి అనుసంధానం గా ఉన్న కుడి,ఎడమ ప్రధాన కాలువలకు సాగు నీటి సరఫరా నిలుపుదల చేయడం జరిగిందని డిఇ సరస్వతి తెలిపారు.క్యాచ్ మెంట్ ఏరియాలో 28.60 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, నదీ లో 8,992 క్యూసెక్కుల వరదనీరు ప్రవహిస్తోందని ఆమె తెలిపారు


గొట్టా బ్యారేజి వద్ద నీటి ప్రవాహం

### సర్వీస్‌లోని ఉపాధ్యాయులకు
# టెట్ మినహాయించాలి

**దివ్యాంగుల ఉద్యోగులు సంఘం రాష్ట్ర నాయకులు మిశ్రో**

**ఎల్ఎన్ పేట అక్టోబర్ 27:**
సర్వీస్ లోని ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దివ్యాంగు ఉద్యోగులు సంఘం రాష్ట్ర నాయకులు ఎం. కె మిశ్రో కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తప్పనిసరి చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన కోరారు. ఆర్ టి ఇ యాక్టు లో అవసరమైన మార్పులు చేసి సర్వీస్ లోని ఉపాధ్యాయులు కు టెట్ నుంచి మినహాయించి న్యాయం చేయాలన్నారు. ఆర్ టి ఇ 2010 అమల్లోకి వచ్చిందని అంతకుముందు సర్వీస్ లో ఉపాధ్యాయులు కు టెట్ తప్పని సరిగా చేయడం సరికాదని తెలిపారు.ఏ శాఖ ఉద్యోగులు కు లేని విధంగా ఉపాధ్యాయులు కు ఈ విధంగా తప్పని సరిగా చేయడం సరికాదని ఆయన అన్నారు. ఏదైనా చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నిబంధనలు వర్తింప చేయాలని, చట్టం అమలులోకి రాక ముందు వాటిపై ఈ నిబంధనలు వర్తింప చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రమాదేవి,ఎన్.రామారావు పి.లక్ష్మణరావు,టి.ఉపేంద్ర లు పాల్గొన్నారు



# తుఫాన్ అప్రమత్తపై అధికారులతో సమీక్షా సమావేశం

**పాతపట్నం, అక్టోబర్ 27:**
మొంథా తుఫాను దూసుకొస్తున్న కారణంగా సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి, ప్రజల్లో అనవసరమైన భయాందోళన లేకుండా చేయాలని పాతపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి ,జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి డి. సత్యనారాయణ ఆదేశించారు. మండలంలో బి గోపాలపురం దగ్గర ఉన్న కాజు వే ను ఆయన మండల ప్రత్యేక అధికారి ,తాసిల్దార్ మరియు ఎంపీడీవో తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ,సంబంధిత విఆర్వోలు, సెక్రటరీలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. వరి పంట వేసిన పొలాల్లో నీరు నిలవకుండా దిగువుకు వదిలేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు గండి కొట్టకుండా తగు జాగ్రత్తలు వహించాలని కోరారు .రోడ్లపై చెట్లు పడితే వెంటనే సంబంధిత ఆర్ అండ్ బి శాఖ తమ చర్యలు తీసుకొని వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పోల్స్ ఎక్కడైనా పడిపోతే వెంటనే వాటిని పునరుద్ధరించాలని చెప్పారు. పశువుల పెంపకం దారులు మరియు గొర్రెల పెంపకం దారులు ఆరు బయట ప్రదేశాలకు పశువులు గాని గొర్రెలు గాని తీసుకుని వెళ్లకూడదని, పెంపకం దారులు కూడా ఇళ్లల్లో ఉండాలని సూచించారు. గ్రామాల్లో నీరు నిలవ ఉండకూడదని ఎప్పటికప్పుడు వాటిని బయటికి పంపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్య బాధ్యతలు తీసుకోవాలన్నారు . ప్రజల్లో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో ఆఫీసులో మండల ప్రత్యేక అధికారి ,ఎంపీడీవో, తాసిల్దార్ మరియు డిప్యూటీ ఎంపీడీవో లతో సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈఓ పాటు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు ,తాసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో హెచ్ వి రమణ మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో రవీంద్ర ,స్థానిక ఈవో రామచంద్ర ,వీఆర్వో అన్నాజీ రావు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి డి. సత్యనారాయణ

# గోపాలపురం కాజ్‌వే పరిశీలన

**పాతపట్నం , అక్టోబర్ 27:**
మొంథా తుఫాను దూసుకొస్తున్న కారణంగా సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి, ప్రజల్లో అనవసరమైన భయాందోళన లేకుండా చేయాలని పాతపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి ,జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి డి. సత్యనారాయణ ఆదేశించారు. మండలంలో బి గోపాలపురం దగ్గర ఉన్న కాజు వే ను ఆయన మండల ప్రత్యేక అధికారి ,తాసిల్దార్ మరియు ఎంపీడీవో తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ,సంబంధిత విఆర్వోలు, సెక్రటరీలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. వరి పంట వేసిన పొలాల్లో నీరు నిలవకుండా దిగువుకు వదిలేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు గండి కొట్టకుండా తగు జాగ్రత్తలు వహించాలని కోరారు .రోడ్లపై చెట్లు పడితే వెంటనే సంబంధిత ఆర్ అండ్ బి శాఖ తమ చర్యలు తీసుకొని వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పోల్స్ ఎక్కడైనా పడిపోతే వెంటనే వాటిని పునరుద్ధరించాలని చెప్పారు. పశువుల పెంపకం దారులు మరియు గొర్రెల పెంపకం దారులు ఆరు బయట ప్రదేశాలకు పశువులు గాని గొర్రెలు గాని తీసుకుని వెళ్లకూడదని, పెంపకం దారులు కూడా ఇళ్లల్లో ఉండాలని సూచించారు. గ్రామాల్లో నీరు నిలవ ఉండకూడదని ఎప్పటికప్పుడు వాటిని బయటికి పంపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్య బాధ్యతలు తీసుకోవాలన్నారు . ప్రజల్లో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో ఆఫీసులో మండల ప్రత్యేక అధికారి ,ఎంపీడీవో, తాసిల్దార్ మరియు డిప్యూటీ ఎంపీడీవో లతో సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈఓ పాటు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు ,తాసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో హెచ్ వి రమణ మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో రవీంద్ర ,స్థానిక ఈవో రామచంద్ర ,వీఆర్వో అన్నాజీ రావు పాల్గొన్నారు.


గోపాలపురం కాజ్‌వేను పరిశీలిస్తున్న అధికారులు.

# శ్రీశైలంలో సంప్రదాయబద్ధంగా లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి

**శ్రీశైలం, అక్టోబర్ 27:**
శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలను ఆలయ అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరణ వద్దకు తోడుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరిణి వద్ద వివిధ ఆకృతులతో అలంకరించిన కార్తీకదీపంలను భక్తుల చేత వెలిగింప చేయించారు. అనంతరం పుష్కరిణి వద్ద దశ హారతులు ఇచ్చి దశ హారతుల పుణ్యఫలం గురించి భక్తులకు అర్చక స్వాములు వివరించారు. ఓంకార హారతి పరబ్రహ్మస్వరూపమైన ఓంకార హారతిని దర్శించడం వలన కష్టాలు నివారించబడతాయి సకల శుభాలు కలుగుతాయి. నాగ హారతి సర్ప దోషాలు తొలగిపోయి సంతానం కలుగుతుంది. త్రిశూల హారతి అకాల మరణాలు తొలగి గ్రహ దోషాలు నివారించబడతాయి. నందిహారతి దర్శించడం వలన భయము దుఃఖము తొలగిపోతాయి. సింహ హారతి దర్శించడం వలన మనోధైర్యం కలుగుతుంది శత్రు బాధలు తొలుగుతాయి. సూర్య హారతిని దర్శించడం వల్ల ఆరోగ్యం చేకూరుతుంది దీర్ఘాయుష్యు లభిస్తుంది. చంద్ర హారతిని దర్శించడం వల్ల ఈర్ష అసూయ దోషాలు తొలగిపోయి మానసిక ప్రశాంతత కలుగుతుంది. కుంభహారతిని దర్శించడం వల్ల సంపదలు కలుగుతూ కోరిన కోరికలు నెరవేరుతాయి. నక్షత్ర హారతిని దర్శించడం వల్ల జాతక దోషాలు తొలగిపోయి చేపట్టిన పనుల్లో విజయం లభిస్తుంది. కర్పూర హారతిని దర్శించడం వల్ల సర్వపాపాలన్నీ తొలగిపోయి యజ్ఞం ఫలితంతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. ఈ హారతులను చూసిన కార్తీకమాసంలో కార్తీక దీపాలను వెలిగించిన సకలపాపాలు తొలగి పుణ్య ఫలితం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీశైల దేవస్థానం వారు కార్తీక ప్రతి సోమవారం లక్ష దీపోత్సవం మరియు పుష్కర్ణి హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కార్తీక మొదటి సోమవారం నాడు ఎంతో వైభవంగా సాంప్రదాయ అనుసారంగా పుష్కరిణి హారతి కార్యక్రమాలను అర్చక స్వాములు పూర్తి చేశారు. ఈ విశేష కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు దంపతులు, ఆలయ అర్చక వేద పండితులు అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


గంగాధర్ మండపం వద్ద కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు


పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం నిర్వహించిన దృశ్యం


శ్రీశైలంలో స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో ఉన్న భక్తులు. శ్రీగిరిలో భక్తుల రద్దీ



# నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోండి

## విద్యార్థి సంఘాల ఫిర్యాదు.. డీఈఓపై కలెక్టర్ ఆగ్రహం .. పది రోజుల్లో కోచింగ్ సెంటర్లు మూసివేస్తామని హామీ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 27:**
ఎమ్మిగనూరు పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై విచారణ జరిగి నెలలు గడుస్తున్నా పట్టించుకోని డిఈఓపై చర్యలు తీసుకోవాలని, నవోదయ కోచింగ్ సెంటర్లను మూసివేయాలంటూ సోమవారం విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్కి ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ స్పందించి డీఈఓని పిలిచి ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజుల్లోగా నవోదయ కోచింగ్ సెంటర్లలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, వారు ఏఏ పాఠశాలల్లో చదువుతున్నారో విచారించి ఆయా పాఠశాలల హెచ్ఎంలకు ఎంఈఓల ద్వారా నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. అక్రమంగా నడుపుతున్న కోచింగ్ సెంటర్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఆఫ్రిది ఉదయ్ శేఖర్ రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో వ్యాపారం చేస్తూ నా విక్టరీ,టాపర్, విన్నర్, గురు, సాయివిజ్ఞాన్, వివి ఆజాద్ తదితర నవోదయ కోచింగ్ సెంటర్లు విద్యార్థుల ప్రాణాలను హరించి వేస్తున్నాయన్నారు. ఈ కోచింగ్ సెంటర్లలో విద్యార్థులను చాలా మానసికా ఉల్లాసాన్ని దూరం చేసి తమ స్వలాభం కోసం తమ జేబులను నింపుకోవడానికి విద్యార్థుల ను ఇబ్బంది పెడుతూన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇవే కాకుండా విద్యార్థులకు సరైన వసతి మరియు నాణ్యమైనభోజనం కల్పించకపోయిన విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి 70 వేల నుండి 80 వేల వరకు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడం జరుగుతుందని మరియు పాఠశాల సమయంలో పాఠశాలల్లో ఉండాల్సిన విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్ లో ఉండడం జరుగుతుందని ఇది ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేస్తూ ఉంటే వారు మాత్రం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరికాదు అని వారు హెచ్చరించారు ఇకనైనా అధికారులు స్పందించి ఈ కోచింగ్ సెంటర్ల దందాను మరియు కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

# మల్లన్న సేవలో మంత్రి డోలా

**శ్రీశైలం, అక్టోబర్ 27:**
శ్రీశైలం మహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను సేవించుకున్నారు. మంత్రికి ి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో మంత్రిని ఆలయ అర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.




స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

# ఉధృతంగా ప్రవహిస్తున్న చాప వంక

**కోసిగి, అక్టోబర్ 27:**
కోసిగిలో సోమవారం కురిసిన మొంథా తుఫాన్ వల్ల చాప వంక దగ్గరకు వరద నీరు చేరడంతో ఉధృతంగా ప్రవహించడం జరిగింది. కొండల్లో నుంచి వచ్చిన వర్షపు నీరు వంక దగ్గర రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు వంకను దాటడంలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో దాదాపు కిలోమీటర్ మేరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కొంతమంది యువకులు చాప వంక నుంచి ప్రజలను సురక్షంగా ఒడ్డుకు చేర్చారు.


చాప వంక దగ్గర పొంగి పొరలిన వరదనీరు


ద్విచక్ర వాహనాలను దాటిస్తున్న యువకులు

# ఆదోని టూ టౌన్ సిఐపై చర్యలు తీసుకోవాలి

## న్యాయవాదుల నిరసన.. కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు..

**ఆదోని, అక్టోబర్ 27:**
ఆదోని టూ టౌన్ సిఐ పై చర్యలు తీసుకోవాలని ఆదోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఆదోని సీనియర్ న్యాయవాది వెంకటేష్‌పై ఆదోని టూ టౌన్ సిఐ దురుసుగా ప్రవర్తించి ఆయనను అవమానించడం సరికాదని అన్నారు. తక్షణమే జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు న్యాయవాదులు పెద్ద ఎత్తున కర్నూలు చేరుకుని నిరసన తెలిపారు. న్యాయవాదుల పట్ల ఈ విధంగా ప్రవర్తిస్తే సామాన్య ప్రజలపె ప్రవర్తన ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రం అందించారు. దీనికి ఎస్పీ సానుకూలంగా స్పందించారని న్యాయవాదులు తెలిపారు, సిఐకి మెమో ఇస్తామని చెప్పారన్నారు. ఇలాంటి ఘటనలకు మరోసారి పాల్పడితే వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు


గ్రీవెన్స్‌లో కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న న్యాయవాదులు

# విలేకరుల పట్ల ఎమ్మిగనూరు ఎస్ఐ దురుసుతనం

## డిఎస్పీ భార్గవికు ఏపీయుడబ్లుజె నేతల ఫిర్యాదు..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 27:**
విలేకరుల పట్ల ఎమ్మిగనూరు పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు దురుసుగా వ్యవహరించిన తీరు సరైంది కాదని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఎమ్మిగనూరు తాలూకా అద్యక్షుడు బి. శ్రీనివాస నాయుడు, తాలుకా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు జిబి పరమేశ్వర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మిగనూరు డిఎస్పీ ఎన్ భార్గవి మర్రివాడను కలిసి ఎస్ఐ శ్రీనివాసులుపై ఫిర్యాదు చేశారు. అక్టోబర్ 25వ తేదీ ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్‌కు విలేకరులు పరమేశ్వర, తిరుమల వెంకటేష్ వెళ్లగా ఎస్ఐ శ్రీనివాసులు విలేకరుల వ్యవస్థ పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. స్టేషన్‌కి రావడానికి మీకేమైనా కొమ్ములు ఉన్నాయా, మీరు వస్తే పనులు చేయాలా అంటూ చిందులు వేశారు. ఇలాంటి తీరు జర్నలిజం వ్యవస్థకు అవమానకరంగా భావిస్తున్నాం అని, ఎస్ఐ శ్రీనివాసులుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన డిఎస్పీ భార్గవి ఎస్ఐ శ్రీనివాసులును విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ. కార్యక్రమంలో ఏపీయుడబ్లుజె నాయకులు ఉస్మాన్, మాగ్బుల్ , రాష్ట్ర సమితి సభ్యులు భీమన్న, జిల్లా సహాయ కార్యదర్శి నూర్ అహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ , వి రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న, నాయకులు శివ,ఆవుల శ్రీనివాసులు, తిరుమల వెంకటేష్, రవి కుమార్,బాలాజీ,గాజుల వెంకటేష్,హరి, ఎల్లయ్య ఆచారి, బనవాసి ఈరన్న, లక్ష్మన్న, రాజు, రహ్మాన్,సునీల్ , రంగన్న, ప్రసాద్, మహానంది పాల్గొన్నారు.



## హాట్ కేక్‌లా బిజినెస్ పార్ట్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో సినిమాల నాన్ థియేటర్ బిజినెస్ గాలిలో దీపంలా మారిపోతున్న తరుణంలో, ఏకంగా షూటింగ్ దశలో ఉండగానే నాన్ థియేట్రికల్ పూర్తి చేసుకోవడం అనేది ఒక ఆసక్తికరమైన పరిణామం అనే చెప్పాలి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ జీ సంస్థ దక్కించుకున్నట్లుగా సమాచారం. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.

## కుందనాల బొమ్మ వీడియోసాంగ్ విడుదల



బాబీ కొల్లి ఆధ్వర్యంలో, దర్శకుడు రాజేష్ జైకర్ దర్శకత్వంలో రూపొందిన 'కుందనాల బొమ్మ' వీడియో సాంగ్ ను తాజాగా విడుదల చేశారు. విరాజ్ సంస్కృతి ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రకృతి సౌందర్యాన్ని, మహిళా ఆత్మసౌందర్యాన్ని చెబుతూ ఈ పాటను రూపొందించారు. శేఖర్ మాస్టర్సొం నిరంతగా వ్యవహరించినా ఈ పాటను ఆయన యూట్యూబ్ ఛానెల్ ద్వారా విడుదల చేశారు. విడుదల చేసిన అతి తక్కువ సమయంలోనే వీక్షకుల మన్ననలు పొందుతుంది ఈ సాంగ్. అలాగే సోషల్ మీడియా ట్రెండింగ్ లో ఉంటూ ఎంతో వైరల్ గా మారింది. సింగర్ఈ దీపు ఈ పాటను ఆలపించారు. మార్క్ ప్రశాంత్ స్వరపరిచారు.

## అందమైన గర్ల్ ఫ్రెండ్



గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా

నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది.

ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్ చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు. తాను గతంలో దర్శకత్వం వహించిన 'చి.లా.సౌ.', 'మన్మధుడు -2' చిత్రాలలో అందుకే నటించలేదని తెలిపాడు. కానీ ఈ సినిమాలో మాత్రం ఆ పాత్ర చేయకతప్పలేదని అన్నాడు. నిజానికి రాహుల్ ఫస్ట్ ఛాయిస్ అయిన సందీప్ రెడ్డి వంగా ఈ పాత్రను చేసి ఉంటే... సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అయ్యి ఉండేది. ఎందుకంటే... 'పుష్ప' సినిమా తర్వాత హిందీలో రష్మికా మందణ్ణకు మళ్ళీ ఆ రేంజ్ హిట్ ఇచ్చిన సినిమా 'యానిమల్'. దాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రశ్మిక స్క్రీన్ షేర్ చేసుకుని ఉంటే... ఖచ్చితంగా అది ఉత్తరాది ఆడియెన్స్ లోనూ క్యూరియాసిటీ క్రియేట్ చేసి ఉండేది.



## చిరు.. మెగా 158

బాబీ కొల్లి చిరు కాంబినేషన్‌లో మెగా 158 మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఆయన లైన్‌లో ఉన్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో ఒకటి దర్శకుడు బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం. చిరు జన్మదినం సందర్భంగా ఈ సినిమాను ప్రకటించడంతో మెగా ఫ్యాన్స్‌లో భారీ ఎ÷–జగైట్‌మెంట్ నెలకొంది. 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం మరో సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ 'బ్లడీ బెంచ్‌మార్క్ సెట్ చేసిన బ్లేడ్' అనే ట్యాగ్‌లైన్‌తో మెగా మాస్ హిస్టీరియాను పెంచింది. రక్తంతో తడిసిన చిలుక ఆకారం, గొడ్డలి డిజైన్ చూసి ఇది రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో చిరంజీవితో పాటు మరో స్టార్ హీరో కూడా కీలక పాత్రలో నటించబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ ఈ సినిమాలో భాగమవుతున్నాడని తమిళ వర్గాలు పేర్కొన్నాయి. ఇది కేవలం గెస్ట్ రోల్ కాదు, ఫుల్ లెంగ్త్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని టాక్. చిరు కార్తీ స్క్రీన్ షేర్ చేస్తారన్న ఈ వార్త మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మలయాళ బ్యూటీ మాళవికా మోహనన్ హీరోయిన్‌గా నటిస్తారని వార్తలు వస్తున్నాయి. ఇక బాలీవుడ్ యాక్టర్-డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారని టాక్.సంగీతాన్ని ఎస్. థమన్ అందించనున్నారు. ఇటీవలే ఆయన ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ధృవీకరించారు. 'మెగా 158' చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేసేలా షూటింగ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.త్వరలోనే ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటుల జాబితా అధికారికంగా వెల్లడించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

## బాహుబలిలో కొత్త సీన్‌లు

సినిమాటో గ్రాఫర్ సెంథిల్ కుమార్ భారతీయ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించిన 'బాహుబలి' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకే మూవీగా 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమా షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ.. పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. బాహుబలి' రెండు భాగాల్లోని కొన్ని సన్నివేశాలను కట్ చేసి 'బాహబలి: ది ఎపిక్'ను తీసుకొస్తున్నాం. ఎమోషన్ మిస్ కాకుండా ఉండేందుకు ఒక కొత్త సన్నివేశం యాడ్ చేశాం. కొత్తగా చిత్రీకరించిన సీన్ కాదు. అప్పుడు ఎడిటింగ్‌లో తీసేసిన సీన్ ఇప్పుడు ఉపయోగపడుతోంది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టు కలర్ గ్రేడింగ్ మార్చాం అని అన్నారు. రాజమౌళి 'ఈగ' సినిమా తర్వాత బాహుబలి ఆలోచన చెప్పారు. ఇది విజువల్ వండర్ అని అప్పుడే నాకు అర్థమైంది. ఎలాంటి విజువల్స్ ఉంటే బాగుంటుందన్న కోణంలో కొంత రీసెర్చ్ చేశా. నిర్మాత శోభు యార్లగడ్డ, రాజమౌళిని ఒప్పించి మరీ ఈ సినిమాని డిజిటల్ కెమెరాలో షూట్ చేశా. ఈ సినిమా విషయంలో నేను తీసుకున్న కీలక నిర్ణయమదే. చాలా పెద్ద ప్రాజెక్టు కావడం, ఆ టెక్నాలజీ కొత్త కావడంతో వర్కౌట్ అవుతుందో లేదోనని వాళ్లు కాస్త టెన్షన్ పడ్డారు. రాజద్రోహి పారిపోతుంటే.. ప్రభాస్, రానా పట్టుకునే సీన్‌ను తొలుత ఓ ప్రాంతంలో షూట్ చేశాం. తర్వాత షాట్ తీస్తుండగా.. చుట్టూ వేలమంది ప్రజలు కనిపించారు. కెమెరాను ఎక్కడ పెట్టినా అందులో వాళ్లే కనిపించేవారు. అంతమంది జనంలో మేం షూటింగ్ చేయలేక ఆ షెడ్యూల్ ఆపేశాం.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.